

## రేవంత్‌రెడ్డి..రాష్ట్ర ముఖ్యమంత్రా..? ఈవెంట్ మేనేజరా...?

**ఎంపి ఈటల సూటి ప్రశ్న..**

ప్రజాసమస్యలు పక్కనపెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడడం విడ్డూరం..

౧౦౦కోట్ల సింగరేణి సొమ్ము.. దుబారా పాలు..

2 లో..




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14, డిసెంబర్ 2025 16 పేజీలు





# రెండో విడత పోలింగ్‌కు.. రెడీ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేసిన అధికారులు, పోలింగ్ సజావుగా సాగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు చేరుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. సమస్యాత్మకంగా

2 లో..

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది




2 లో..

# సింగరేణికి కొత్త చైర్మన్?

ఏడేళ్ల పాలనకు తెర

ఎన్. బలరాం డిప్యుటేషన్ గడువు ముగింపు

రెగ్యులర్ చైర్మన్ కోసం రాష్ట్ర ప్రభుత్వంలో ముమ్మర వేట

ఐఏఎస్‌ల బదిలీల్లో అతిపెద్ద మార్పుకు రంగం సిద్ధం!

**గోదావరిఖని ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మకుటాయమానమైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పదవి చుట్టూ గత కొద్ది రోజులుగా నెలకొన్న నిశ్శబ్దం, ఇప్పుడు నియామక ప్రక్రియ ముమ్మరం కావడంతో ఒక్కసారిగా చిక్కుముడిగా మారింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, జాతీయ విద్యుత్ అవసరాలకు వెన్నెముకగా నిలిచే ఈ సంస్థకు పూర్తి స్థాయి రెగ్యులర్ సారథిని నియమించేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం అత్యంత గోప్యంగా కసరత్తు చేస్తోంది. ప్రస్తుత ఇన్‌ఛార్జి బలరాం డిప్యుటేషన్ గడువు ముగియడం, కొత్త ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టాలనుకోవడంతో, ఈ నియామకం తెలంగాణ అధికార వర్గాల్లోనే కాక, కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖలోనూ చర్చనీయాంశమైంది.



2వ పేజీలో...

# పోగు బంధంతో ఫోన్ బంధం

సిరిసిల్ల నేతన్న అద్భుత సృష్టి

క్యూఆర్ కోడ్ శాలువాను ఆవిష్కరించిన కేటీఆర్

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, అభివృద్ధి కళ్ళకు కట్టేలా వినూత్న శాలువా ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త
సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరోసారి ప్రపంచానికి తెలిసింది. సాంకేతికతను, మగ్గాన్ని జోడించి సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతన్న నల్ల విజయ్ కుమార్ రూపొందించిన క్యూఆర్ కోడ్ శాలువాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం నంది నగర్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ప్రతిభను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. శాలువా ప్రత్యేకతలు "పోగు బంధంతో ఫోన్ బంధం" అనే కాన్సెప్ట్‌తో ఈ శాలువాను రూపొందించారు. శాలువాపై నేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు మనకు కనిపిస్తాయి. అంతేకాకుండా,

# సింగరేణికి కొత్త చైర్మన్?

(మొదటి పేజీ తరువాయి..)

### బలరాం కొనసాగింపుపై నిబంధనల గండం

కేంద్ర రెవెన్యూ సర్వీస్ అధికారి అయిన ఎన్. బలరాం సింగరేణిలో అడుగుపెట్టినప్పటి నుంచి కీలక పాత్ర పోషించారు. డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, జనవరి 2024లో అప్పటి చైర్మన్ ఎన్. శ్రీధర్ పదవీకాలం ముగిసిన తర్వాత పూర్తి అదనపు బాధ్యతలతో ఇన్‌ఛార్జి చైర్మన్ గా కొనసాగారు. బలరాం సింగరేణిలో మొత్తం ఆరేళ్ల పాటు సేవలందించారు. ఈ ఆరేళ్ల పదవీకాలమే ఇప్పుడు ఆయన కొనసాగింపునకు ప్రధాన అడ్డంకిగా మారింది.

కేంద్ర సర్వీస్ అధికారుల డిప్యుటేషన్ నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో సాధారణంగా గరిష్టంగా ఐదేళ్లు మాత్రమే డిప్యుటేషన్‌పై పనిచేయడానికి అవకాశం ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో లేదా పాలనాపరమైన అవసరాల దృష్ట్యా అదనంగా ఒక సంవత్సరం పొడిగింపు ఇవ్వడానికి వీలుంటుంది. బలరాం విషయంలో ఈ ఆరేళ్ల గరిష్ట పరిమితి కూడా ఇటీవల పూర్తయింది. ఈ నేపథ్యంలో, నిబంధనలను అతిక్రమించి ఆయనకు మరోసారి పొడిగింపు ఇవ్వడం కేంద్ర, రాష్ట్ర సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బలరాం అనుభవం, సంస్థపై ఆయనకు ఉన్న పట్టు ఎంత ఉన్నప్పటికీ, చట్టపరమైన నిబంధనలు ఆయన కొనసాగింపునకు ఖిగండంఖిగా మారాయి. ....

కొత్త ప్రభుత్వ వ్యూహం: .... పాలనపై పట్టు సాధించేందుకే రెగ్యులర్ నియామకం

తెలంగాణలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనలో తమదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది. సింగరేణి వంటి రూ. 30 వేల కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న, లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించే సంస్థకు ఇన్‌ఛార్జ్ అధికారిని కాకుండా, పూర్తిస్థాయి రెగ్యులర్ చైర్మన్ ను నియమించాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయించింది.

బొగ్గు గనుల వేలం, కొత్త మైనింగ్ బ్లాకుల అభివృద్ధి, గ్రీన్ కోల్ (పర్యావరణ అనుకూల బొగ్గు) టెక్నాలజీ అమలు వంటి కీలక ప్రాజెక్టులకు సుదీర్ఘ కాలం పాటు స్థిరమైన పాలనా నాయకత్వం అవసరం.

కేంద్ర సర్వీస్ అధికారి డిప్యుటేషన్ గడువు ప్రతి ఏటా కేంద్రం అనుమతిపై ఆధారపడి ఉంటుంది. దీనికి భిన్నంగా, తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారిని నియమించడం ద్వారా కేంద్రం జోక్యం లేకుండా సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పట్టు సాధించడానికి అవకాశం ఉంటుంది.

కొత్త ప్రభుత్వం కార్మిక సంక్షేమం, వారసత్వ ఉద్యోగాల విషయంలో కొత్త విధానాలను అమలు చేయడానికి ప్రణాళికలు వేస్తోంది. ఈ సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలంటే, ప్రభుత్వ విధానాలపై పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర కేడర్ అధికారి అవసరం.

### చైర్మన్ పదవి కోసం తీవ్ర పోటీ

సింగరేణి చైర్మన్ పదవికి ఇప్పుడు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ మరియు ఐపీఎస్ అధికారుల నుంచి పోటీ తీవ్రమైంది. బొగ్గు సంస్థ చైర్మన్ పదవి కేవలం పరిపాలనాపరమైనది మాత్రమే కాదు. ఇది రాష్ట్రంలోని రాజకీయ, పారిశ్రామిక శక్తి కేంద్రాలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటుంది.

మైనింగ్, ఇండస్ట్రీస్, ఫైనాన్స్ లేదా ఎనర్జీ వంటి కీలక విభాగాలలో పనిచేసిన అనుభవం ఉన్న ఐఏఎస్ అధికారులకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. సంస్థ ఆర్థిక నిర్వహణ, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం, మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేయగల సామర్థ్యం కీలకం. గతంలో కొంతమంది ఐపీఎస్ అధికారులు కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అధిపతులుగా సమర్థవంతంగా పనిచేశారు. రాష్ట్రంలోని శాంతిభద్రతల వ్యవహారాలతో పాటు, సింగరేణిలోని కార్మిక సంఘాలను, భద్రతా అంశాలను పర్యవేక్షించడంలో ఐపీఎస్ అధికారులు తమ అనుభవాన్ని ప్రదర్శించడానికి ఆసక్తి చూపుతున్నారు.

నియామకం యొక్క పారదర్శకత మరియు సమర్థతను నిర్ధారించడానికి, ప్రభుత్వం ప్రత్యేకంగా ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, దరఖాస్తు చేసుకున్న లేదా పరిశీలనలో ఉన్న అధికారుల పాలనా రికార్డును, విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. త్వరలో జరగబోయే ఐఏఎస్/ఐపీఎస్ అధికారుల బదిలీల ప్రక్రియలో ఈ సింగరేణి చైర్మన్ నియామకం కేంద్ర బిందువు కానుంది. ఈ నియామకం ద్వారా పాలనా యంత్రాంగంలో ముఖ్యమంత్రి తమ ఖినమ్మకస్తులఖికు కీలక స్థానం కల్పించే అవకాశం ఉంది.

ఎన్. బలరాం డిప్యుటేషన్ పర్వం ముగియడంతో, సింగరేణి సంస్థ నూతన సారథి కోసం ఎదురుచూస్తోంది. కొత్త చైర్మన్ నియామకం రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు మైనింగ్ కార్యకలాపాలు, మరియు కార్మిక సంబంధాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనుంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, వచ్చే కొద్ది రోజుల్లోనే నియామక ప్రక్రియకు తుది రూపం ఇవ్వబడుతుంది. సింగరేణిలో కొత్త శకం ప్రారంభం కాబోతుందని, పూర్తిస్థాయి రెగ్యులర్ అధికారి సారథ్యంలో సంస్థ మరింత ముందుకు దూసుకుపోతుందని కార్మిక సంఘాలు, పారిశ్రామిక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి...

# రెండో విడతకు రెడీ

(మొదటి పేజీ తరువాయి..)

గుర్తించిన కేంద్రాల్లో అదనపు బలగాలను మోహరించారు. వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుండగా, అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి..

వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేశారు. ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా బ్యాలట్ బాక్సులు, పోలింగ్ సామగ్రిని ముందే తనిఖీ చేశారు.

# పోగు బంధంతో ఫోన్ బంధం

(మొదటి పేజీ తరువాయి..)

కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల గొప్పతనాన్ని, యాదాద్రి ఆలయ వైభవాన్ని తెలిపేలా ఈ కోడ్‌ను తీర్చిదిద్దారు. కేవలం 15 రోజుల వ్యవధిలో ఇంతటి అద్భుతమైన శాలువాను విజయ్ కుమార్ రూపొందించడం విశేషం. నేతన్న నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ: "మా నాన్నగారు గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశారు. ఆయనే నాకు స్ఫూర్తి. గతంలో నేను రంగులు మారే చీరను, అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసినప్పుడు, అప్పటి సీఎం కేసీఆర్ గారి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం నా అదృష్టం. కేసీఆర్ గారు తెలంగాణకు చేసిన అభివృద్ధిని, మన వారసత్వ సంపదను పదిమందికి తెలియజేయాలనే ఆలోచనతోనే ఈ క్యూఆర్ కోడ్ శాలువాను రూపొందించాను. సిరిసిల్ల ఎప్పుడూ కొత్త ఆవిష్కరణలకు అడ్డా అని నిరూపించడమే నా లక్ష్యం," అని తెలిపారు. ఈ అద్భుత ఆవిష్కరణను కేటీఆర్ ద్వారా కేసీఆర్ గారికి అందించాలనే తన కోరికను విజయ్ వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్, తప్పకుండా ఈ శాలువాను కేసీఆర్ గారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. నేతన్నలకు కేటీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి.. రాష్ట్ర ముఖ్యమంత్రా..? ఈవెంట్ మేనేజరా...?.. ఎంపి ఈటల సూటి ప్రశ్న..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒక ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నాడని, మెస్సితో ఫుట్‌బాల్ ఆడడం రాష్ట్ర ప్రజలకు ప్రయోజనమేంటని, జీతాలు లేక అష్టకష్టాలు పడుతున్న సింగరేణి కార్మికుల సొమ్ము వంద కోట్లు తీసుకువచ్చి ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఖర్చుపెట్టడం ఎలా ప్రజాప్రభుత్వం అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని తన స్వస్థలం కమలాపూర్‌లో ఇటీవల సర్పంచులుగా గెలిచిన వారిని అభినందించడానికి వచ్చిన ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు తలదాచుకోవడానికి వారు నివాసం ఉంటున్న ఇండ్లు బాగుచేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేక సింగరేణిలో కార్మికులు అవస్థలు పడుతుంటే సింగరేణి నిధుల నుండి వంద కోట్లు తీసుకువచ్చి దుబారా చేయడం ఏమిటని ఈటల ఆగ్రహం వ్యక్తం చేసారు. హైడ్రా పేరుతో రాజదాని నగరంలో పేదల ఇండ్లను కూలుస్తున్న హైడ్రా అధికారులు పెద్దలు కబ్జా చేసిన సర్కారు భూములను పట్టించుకోవడం లేదని, పేదల ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్నారని ఈటల అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం ఉంటే కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయవిచారణ చేపట్టలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎంపి ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ నుండి వంద కోట్ల రూపాయలు తీసుకువచ్చి 70 కోట్ల రూపాయలు మెస్సికి ఇచ్చి, క్రికెట్ స్టేడియం మార్చి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో సిఎం ప్రాక్టీస్ చేయడానికి ఫుట్‌బాల్ కోర్టు తయారు చేసుకుని, ప్రాక్టీస్ చేస్తు సింగరేణి కార్మికుల సొమ్ము వృదా చేయడం కాదా..? అని ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు ఈ నెల 11న జరిగిన పంచాయితీ మొదటి దశ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారని, దానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 50 శాతం లోపు గెలుపొందడం సిగ్గుచేటన్నారు. ఎక్కడైన అధికారంలో ఉన్న ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు అనుకూలంగా ఉంటాయని తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేక గాలులు వీస్తున్నాయని ఎంపి ఈటల అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పెన్షన్లు, రైతు భరోసా, రైతు భీమా, వృద్దాప్య పెన్షన్లు, సిలండర్‌లకు ప్రభుత్వం ఇస్తానన్న సబ్సిడి ప్రజలకు అందక అవస్థలు పడుతున్నారని, ప్రజాసమస్యలు, రైతాంగ సమస్యలు గాలికి వదిలేసిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆటగాడుగా కొత్త అవతారం ఎత్తారని ఈటల రాజేందర్ ఎద్దేవ చేసారు. ఏ ఊరికి పోయిన భర్తకు పెన్షన్ ఉంటే ఆయన చనిపోతేనే భార్యకు పెన్షన్ వస్తుంది తప్ప... మరో అవకాశం గ్రామాలలో లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెట్టుకున్న లక్షలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇంత వరకు రైతు భరోసా, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ యువతకు 4000 రూపాయలు హామీలుగానే మిగిలిపోయాయని ఈటల దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మాటల గారడితో ఇటు మీడియాను మేనేజ్ చేసి, అటు ప్రజలను అదరగొట్టి ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లు చేసుకుంటూ కాలం గడుపుతున్న రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలాగా పాలన కొనసాగడం లేదని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల కుంభకోణం చేసిందని, కేసిఆర్ కూతురు కవిత పదే పదే మాట్లాడుతున్న ఆమెకు కౌంటర్‌గా ఆమె భర్తనే అధికారిన్ని అడ్డుపెట్టుకుని ఆవినీతికి పాల్పడ్డారని బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం వాళ్ల నిజాయితీని ప్రజలు శంకిస్తున్నారన్నారు. హైద్రాబాద్ నగరానికి పొట్టచేతపట్టుకుని 20-30 ఏళ్ల క్రితం వచ్చి, 30-40 గజాలలో రేకుల షెడ్‌లు, గుడిసెలు వేసుకుంటే, హైడ్రా అధికారులు నిర్థాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఒక న్యాయం, పెద్దల పట్ల ఒక న్యాయామా..? కోట్ల రూపాయల భూములు ఆక్రమించిన వారిని ప్రభుత్వం ఎందుకు ముట్టుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఎల్లమ్మ బండలో 97 ఎకరాల భూమి కబ్జా అయిందని, ఒక ఎకరం 70కోట్ల రూపాయలు ఉంటుందని, ఆ భూమిని 2007 నుండి కొట్లాడి, కొట్లాడి 2021వరకు కాపాడామని, ఇప్పుడు ఒక బడా వ్యాపారి ఆ భూమిని తన్నుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఈటల రాజేందర్ ఆరోపించారు. రాష్ట్రంలో భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపించి, వాటిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు.

### పంచాయితీ ఎన్నికలు.. ప్రభుత్వానికి ఒక గుణపాఠం..

రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసి నినాదం ఎత్తుకుని రెండేళ్లు కాలయాపాన చేసి కోర్టు అధేశాలతో తలవంచుకున్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు పోవడంతో మొదటి దశ జరిగిన పంచాయితీ మొదటి దశ ఎన్నికలు హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో ప్రజలు ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతపెట్టారని, ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేక గాలులు వీచాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో స్వతంత్ర్య అభ్యర్థులుగా ఇతర పార్టీల మద్దతుతో గెలిచిన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడానికి 5లక్షలు ఇస్తాం..10 లక్షలు ఇస్తాం.. అంటూ వారి ఖాతాలో వేసుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారని ఈటల రాజేందర్ ఎద్దేవ చేసారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పలికిన ప్రగల్బాలు, అబద్దపు ప్రచారాలు, ప్రలోబాలను కాదని బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం హర్షనీయమన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడైన ప్రజలతో అనుబంధం. నాయకుడితో పెనవేసుకున్న అనుబంధం పార్టీని చూసి ఫలితాలు వస్తాయన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ పార్టీల గుర్తులు ఉండవని, ఎన్నికల కమీషన్ ఇచ్చిన గుర్తులే ఉంటాయని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీకి 50 శాతం సీట్లు కూడా రాలేకపోవడం విడ్డూరమన్నారు. ఈ సందర్భంగా విలేకరులు ఎంపి ఈటల రాజేందర్‌ను మీరు బలపర్చిన అభ్యర్థులను ఓడించడానికి మీ పార్టీకి చెందిన ఒక పార్లమెంట్ సభ్యుడు కమలాపూర్ మండలానికి డబ్బు, మద్యం, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పంపించి పలు స్థానాలలో మీరు ఓడిపోవడానికి డబ్బు పంపిణీ జరిగిందని విలేకరులు ప్రశ్నించగా..? ఎంపి ఈటల రాజేందర్ సమాదానం ఇస్తూ.. ఇలాంటి విషయాలు మీకే ఎక్కువగా తెలుస్తాయి. నాకు అదారాలతో తెలియలేదు. ఎన్నికల అనంతరం పూర్వపారాలపై లోతుగా విచారణ చేసి పార్టీ పరంగా చర్యలు తప్పవన్నారు. కమలాపూర్, గూడురు లాంటి పంచాయితీలలో బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను వాళ్ల ఓడించడానికి ఎందురు కుట్రలు పొందిన ప్రజలు బిజెపి పక్షాన నిలబడ్డ వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఈటల రాజేందర్ అన్నారు. ఈ నెల 17న మూడో విడుత పంచాయితీ ఎన్నికలలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంద కుంట మండలాలలో పంచాయితీ ఎన్నికలు జరుగనున్నాయని, ప్రజలు ఆచితూచి ఓటు వేయాలని, మాయమాటలకు మోసపు వాగ్దానాలకు ప్రలోభాలకు లొంగకుండా మీ నీడన ఉండి సేవ చేసేవారిని గెలిపించుకోవాలని ఎంపి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. రేపు వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో ఇదే విధంగా కష్టపడి పనిచేసి గెలిపించుకోవడానికి ప్రయత్నం చేస్తామని ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కమలాపూర్ నూతన సర్పంచ్ పబ్బు సతీష్, గూడురు సర్పంచ్ బండి వనజ కళాదర్, గుండేడు సర్పంచ్ మేకల సుజాత, గూనిపర్త సర్పంచ్ బుర్ర రాధిక, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజులతో పాటు బిజెపి సీనియర్ నాయకులు తుమ్మ శోభన్‌బాబు, కొండం శ్రీనివాస్, అరవింద్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ బస్టాండ్‌లో చైన్‌స్నాచింగ్

**- మహిళ మెడలోని మూడుతులాల**

**బంగారుగొలుసు లాక్కెళ్లిన దుండగులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న మహిళ మెడలోనుంచి దుండగులు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన సంఘటన శనివారం మధ్యాహ్నం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామానికిచెందిన పైసా కిష్టమ్మ తన భర్త బాలయ్యకు చెయ్యివిరగడంతో జనగామ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో చూపించి తిరిగి తన గ్రామానికి వెళ్లడానికి మధ్యాహ్న సమయంలో జనగామ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిష్టమ్మ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు అపహరించారు. ఈ ఘటనపై బాధితురాలు కిష్టమ్మ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసుకుని బస్టాండ్ పరిసరాల్లోని సీసీకెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త :

ఓటుహక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (ఆదివారం) జరగనున్న రెండవ విడత పోలింగ్‌కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్‌ఛైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈనెల 14వ తేదీన (ఆదివారం)ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.

## కోడూరు సర్పంచ్‌ను సన్మానించిన కుమ్మరి శాలివాహనులు

రఘునాథపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :



మొదటి విడత ఎన్నికల్లో రఘునాథపల్లి మండలం కోడూరు సర్పంచ్‌గా గొడిశాల లలిత సోమయ్య సర్పంచ్‌గా ఎన్నికైనందున శాలివాహనసంఘం అధ్యక్షులు, ఉపసర్పంచ్ ఎలిశాల అశోక్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కుమ్మరులు విద్యా, వైద్యం, రాజకీయ, అన్నిరంగాలలో ముందు ఉండాలని అన్నారు. అలాగే నామినేటెడ్ పోస్టులు ఏదైతే ఉన్నాయో అవి కుమ్మర్లకు అవకాశం కల్పించాలని అయన తెలంగాణ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొడిశాల నరసయ్య, ఎలిషాల ఆంజనేయులు, గొడిశాల యాదగిరి, దామర అబ్బయ్య, గొడిశాల హరీష్, ముఖ్య కార్యకర్తలు సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని శనివారం తెలం గాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కాజా శరత్, అండమాన్ శ్రీ ఫౌండరీ పుర స్వామి ఆశ్రమం శ్రీరంగం స్వామి దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. దామోదరరావు దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా పూజ పీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర దేవస్థాన ప్రాసస్త్యాన్ని వివరించారు.

## వైద్యం చేయించుకునే స్థోమత లేక నిరుపేద కూలీ మృతి

**మైవేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దహనసంస్కారాలు**

చందుర్తి ప్రభాతవార్త



గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైనా వైద్యం చేయించుకునే స్థోమత లేక ఓ నిరుపేద శనివారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్లితే చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మేడారం మురళి (58) అనే వ్యక్తి కుల వృత్తిని చేసుకుని జీవనం సాగించేవారు. గత నెల రోజుల క్రితం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ వద్ద మంచినీల్లు తెచ్చుకునేందుకు సైకిల్‌ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డారు. ఈసంఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఇతను అప్పటి నుంచి మంచం పట్టితీవ్ర అనారోగ్యం పాలైయ్యారు. వైద్యం చేయించుకునే స్తోమత లేని ఆ కుటుంబానికి మరణం మరింత ఇబ్బందులకు గురిచేసింది. దహన సంస్కారాలు చేసేందుకు చిల్లి గవ్వ లేని ఈ కుటుంబానికి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం దహన సంస్కారాలకు ముందుకు వచ్చారు. మనస్సున్న దాతలు ఆ కుటుంబానికి ఆర్థిక సమాయాన్ని అందించి అండగా నిలువాలని ట్రస్టు నిర్వాహకులు కోరుతున్నారు. దాతలు8985588060, 9246939888 నెంబర్లకు ఫోన్ పే, గూగుల్ ఫే చేసిసహాయాన్ని అందించాలని ఆర్థిస్తున్నారు. మృతునికి భార్య వనజ, ఇద్దరు కుమారులు నరేష్, రాజశేఖర్ లో ఉన్నారు.

## ఎన్నికలు పకడ్బందీగా జరిగేవిధంగా జాగ్రత్తచర్యలు తీసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

తరిగొప్పుల, డిసెంబరు 13 ప్రభాతవార్త :



రెండో విడత పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగే విధంగా ఎన్నికల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో, జోనల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఎన్నికల నిర్వహణా సమీక్ష సమావేశంలో అవగాహన కల్పించారు. మండలంలోని 13గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన 126 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తొందరగా వెళ్లి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగే విధంగా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆర్‌డిఓ గోపీరామ్, ఎంపీడీవో లావణ్య, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపిఓ క్రిష్ణ కుమారి, ఏవో విక్రమ్ మనోహిత్, ఎస్ఐ శ్రీదేవి, వివిధ గ్రామాల ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం

చిల్పూర్, డిసెంబరు 13 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం అయిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణాన్ని అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని హన్మకొండ వాస్తవ్యులు వల్లెపు యాదగిరి-యాదమ్మ, బూరగడ్డ జ్యోతి, ఆదిత్య అక్షిత, నల్లకుంట సాయిక్రిష్ణ -తేజస్వి, వరంగల్ వాస్తవ్యులు ప్రారంభించి పంపిణీచేశారు.

## నేరాలు-దారుణాలు

## వేములవాడలో నకిలీ నోటు కలకలం

**మహిళ పొదుపు సంఘములో రుణం చెల్లించే క్రమంలో వచ్చిన 500 నోటు**

వేములవాడటౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని మహిళా పొదుపు సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల కిస్తీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుండి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుండి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుండి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్లు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

## రోడ్డుప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

కోనరావుపేట ప్రభాతవార్త:



మండలం కనగర్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోయువకునికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ శివారులోని బావుపేట గ్రామానికి చెందిన జెరిపోతుల రమేశ్ (29) అనే వ్యక్తి మండలంలోని నిమ్మపెల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా కనగర్తి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడ్డాడు. ఈ ప్రమాదంలో రమేశ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే 108 అంబులెన్సోలో ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ కు తరలించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

తరిగొప్పుల, డిసెంబరు 13 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు నర్సాపూర్, బొత్తల పర్రె, గ్రామాల్లో రెండో విడత స్థానిక ఎన్నికల సందర్భంగా స్థానిక ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ప్రలోబాలకు గురి చేయకుండా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంగించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అయ్యప్ప గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత

**అర్చకులు పాలెపు రాముశర్మ**





**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల అయ్యప్పగుట్టపై గల శ్రీ జ్ఞాన సరస్వతి శనేశ్వర సహిత అయ్యప్ప స్వామి దేవాలయం లో శనివారం అయ్యప్ప ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షణ చేయడం ద్వారా కోరిన కోర్కెలను తీర్చుకొని మానసిక ప్రశాంతత పొందగలుగుతారని అర్చకులు పాలెపు జయరామ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎవరైతే భక్తి పారవశ్యంతో స్వామివారిని నమ్ముకుని ఉత్తర నక్షత్రం వేల గిరి ప్రదక్షణ నిర్వహించి సాయంకాలం ఇంటిలో నేతి దీపం వెలిగించి స్వామివారికి శనగపప్పు నైవేద్యం సమర్పించి సంకల్పం తీసుకుంటారో వారి కోర్కెలు తీర్చడంతోపాటు మానసిక ప్రశాంతత పొందుతారని అర్చకులు రాము శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి శాశ్వత అధ్యక్షులు చిద్రాల నారాయణ గురుస్వామి, ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన ఉత్తర నక్షత్ర గిరి ప్రదక్షిణ లో ముందుగా అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక అర్చన పూజల అనంతరం అయ్యప్ప దీక్ష స్వాములతో పాటు సాధారణ భక్తులు అయ్యప్ప నామస్మరణతో గోమాతల తో కలసి కాషాయ జెండాలు ఎత్తుకుని స్వామియే శరణమయ్యప్ప, హర హర శంకర జయ జయ శంకర నినాదాలతో గిరి ప్రదక్షణ నిర్వహించగా ఆలయ ప్రాంతాలు భక్తి పారవశంతో పండగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధ్యక్షులు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఇంత అద్భుతమైన అయ్యప్పగుట్టపై గల ఆలయాలను సందర్శించి గిరి ప్రదక్షణలో పాల్గొనడం వలన స్వామి వారి ఆశీస్సులతో అనేక రకాలైన కోరికలు నెరవేరడంతో పాటు సకల శుభాలు కలుగుతాయని మళ్లీ రాబోయే ఉత్తర నక్షత్ర సమయంలో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శాశ్వత అధ్యక్షులు చిద్రాల నారాయణ, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. త్వరలో మూడు కోట్ల భారీ వ్యయంతో నిర్మించబోయే ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శివాలయా నిర్మాణంలో పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భాగస్వామ్యం కావాలని ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షపరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ని కలిసిన ఉమ్మడి మండల బీజేపీ నూతన సర్పంచులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**





మండలంలోని కాచారం, కమ్మరిపేట, కొండాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచ్, పలువురు నాయకులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి, చెన్నమనేని. వికాసరావు ను కలిశారు. ఈ సందర్బగా వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అధ్యక్షులు చిట్యాల సురేష్ కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి గంగరాజు,సీనియర్ నాయకులు మ్యాకెల రాజు, వడ్లగట్ట భూమేష్, వార్డ్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పెగ్గర్ల సర్పంచ్ కుంటల లక్ష్మీనరేష్

**కథలాపూర్, ప్రభాతవార్త :**



ఔ కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామానికి నూతంగా ఎన్నికైన సర్పంచ్ కుంటల లక్ష్మీనరేష్ ,కథలాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెళ్లపల్లి అంజయ్య, వార్డు సభ్యులు రమేష్ లు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వా నించారు. నూతన పాలకవర్గానికిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, పెగ్గర్ల గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు 2వ వార్డు సభ్యుడు, 3వ వార్డు సభ్యుడు బీర్యాకి రమేష్, మార్గం శ్రీనివాస్, లైసెట్టి గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారపు గంగరాధర్ తదితరులు పాల్గొన్నారు


# బిఆర్ఎస్ నాయకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఎస్కె ఖుర్బాన్ ఆలీ.**

**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.**

ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కమలాపురం గ్రామం లోని అంబేద్కర్ సెంటర్ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీర్టియూ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్.కె ఖుర్బాన్ అలీ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపోటములు సహజమని ఓటమిని తట్టుకోలేక అక్కడ జరిగిన ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ గెలవడం కోసం క్రియా శీలకంగా పని చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గం రమణయ్య పై దాడి చేసి గాయపరచడం,కొండపర్తి గ్రామంలో ఇర్పా సీతారాం ఇంట్లో మహిళ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తివ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీపై కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే ప్రవళిక బిఆర్ఎస్ పార్టీ సర్పంచిగా గెలవగానే వాళ్లకు సంబంధించిన గడ్డివామని తగలబెట్టారు ఆ వేడిని భరించలేక దూడలు రెండు చనిపోయినయి ఇంతటి దుర్మార్గ మైన చర్యలను మంత్రి సీతక్క అనుచరులు చేయడం అనేది దారుణ మని ఇలాంటి సంఘటనలు జరగడంతో గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలు మరియు మహిళలు భయాందోళనలకు గురవు తున్నారని మంత్రి సీతక్క ఈ దాడి విషయంపై సమాధానం చెప్పాలని వాడు డిమాండ్ చేసారు. దేవనపల్లి అనురాధ, పంపాన పార్వతి,గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు ఎల్లంకి రాజేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, గ్రామ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, అంజమ్మ, జాన్సీ,తుక్కాని స్వరూప,రాణి,సామ్రాజ్యం,పార్టీ నాయకులు దోమల నర్సయ్య, గంగుల శ్రీనివాస్, జెట్టి లక్ష్మి,పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ కుమార్‌లకు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం మోహన్ రావు పేట్ గ్రామసర్పంచిగా సరికిల్లా లతికా నరేష్ కుమార్ లు సర్పంచిగా గెలిపించి నందుకు మోహన్రావుపేట గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలు పుతూ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎట్టెం మల్లేష్ యాదవ్ గారు ఘనంగా సన్మానించారు

# నాగులపేట గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుని సస్పెన్షన్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జక్కుల రాజన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థిని కాదని మరో వ్యక్తికి మద్దతు తెలిపినందున సస్పెండ్ చేశామన్నారు. రాజన్న వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని లేదంటే, సస్పెన్షన్ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని కొంత రాజం తెలిపారు

# శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి జువ్వాడి విరాళం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో నూతనంగా నిర్మించ బోయే శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు రూ. 1 లక్ష 116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందజేశానని, ఆలయ నిర్మాణానికి భక్తులు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో ఏర్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరామ ఆలయ చైర్మన్ బాలయ్య నరసయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలతో మోసం చేసే అలవాటు లేదు

**-శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థి పాడి రాజయ్య**

**-ఎన్నికల ప్రచారంలో 'గ్యాస్ స్టవ్' ముందు వరుసలో...**

**-మద్దతు పలికి ఆశీర్వదిస్తున్న 10వ వార్డు ప్రజలు..**

కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



హామీలతో మోసం చేసే అలవాటు లేదని శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థి పాడి రాజయ్య ఓటర్లకు సూచించారు. శంకరాంపల్లి 10వ వార్డు అభ్యర్థిగా పాడి రాజయ్య అనే నేను మీ ముందుకు వస్తున్నానని, మీ యొక్క అమూల్యమైన ఓటు 'గ్యాస్ స్టవ్'కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను శనివారం అభ్యర్థించారు. తమపై నమ్మకంతో మద్దతు పలుకుతున్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పాడి రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తమ కుటుంబం పాటుపడటానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వార్డులో పేరుకుపోయిన అపష్కృత సమస్యలను ఎజెండగా తీసుకొని పూర్తి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో 'గ్యాస్ స్టవ్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు రెండవ విడుత పంచాయతీ ఎన్నికలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో నేడు ఏడు మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలోని బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏడు మండలాల్లో 158సర్పంచ్ స్థానాలకు గాను 15స్థానాలు ఏకగ్రీవం కాగా, 143స్థానాల్లో ఎన్నికలు జరుగనుండగా 475మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా 1360వార్డు స్థానాలకు గాను 251ఏకగ్రీవం కాగా, 3నో వాలిడ్ నామినేషన్, 1106స్థానాల్లో 2858మంది వార్డు సభ్యులో పోటీలో ఉన్నారు. రెండవ విడతలో మొత్తం 1,99,325ఓటర్లు 1106 పోలింగ్ కేంద్రాల్లో ఓటును వినియోగించుకోనున్నారు. ఏడుగురు ప్రత్యేక అధికారులు, 14మంది జోనల్ అధికారులు, 65మంది రూట్ అధికారులు, ఏఆర్ఓ-1 నలుగురు, ఆర్.ఓ-2 190మంది, పి.ఓలు 1632మంది, ఓపిఓలు 2048మంది, 37మంది వెబ్‌క్యాస్టింగ్ వారు విధులు నిర్వహించనున్నారు.

## జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక జగిత్యాల

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ జీవరత్నం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఇటీవలే జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని అందులో భాగంగా నియోజకవర్గంలో కొన్ని పోస్టులకు నూతన కార్యవర్గంను ఎన్నుకొని భర్తీ చేయాల్సి వచ్చింది పేర్కొన్నారు. అందులో జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెవరెండ్ అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభుచరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ అపోస్తులు సిల్వన్, నియోజకవర్గం సెక్రటరీ పాస్టర్ కాలేబు, ట్రెజరర్ పాస్టర్ సంతోష్ తోపాటు నియోజకవర్గంలోని పాస్టర్స్ పాల్గొన్నారు...

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

నల్లబెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని నర్సంపేట ఏసిపి రఘుపతి రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము నల్లబెల్లి మండల కేంద్రంలో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సమాజంలో ఓటు అనే ఆయుధం సమాజ మార్పుకు చిహ్నంగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అందుకోసం ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఒత్తిళ్లకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటర్లు సంబంధిత ఎన్నికల అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులకు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి వ్యక్తి తప్పనిసరిగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. శాంతి భద్రతలకు ప్రజలకు ఆటంకం కలిగించే ఎలాంటి వ్యక్తులపై అయినా చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోక తప్పదు అన్నారు. ఇది గమనించి రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవహారం చాలన్నారు. ఎన్నికల సంఘం సూచించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. వీరి వెంట గ్రామీణ సిఐ సాయి రమణ. స్థానిక ఎస్సై వి గోవర్ధన్, నర్సంపేట డివిజన్ పోలీస్టేషన్లోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఆయా కంపెనీల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లాలోని గీసుకొండ, సంగెం, దుగ్గొండి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలల్లోని నల్లబెల్లి "సుమంగళి ఫంక్షన్ హాల్ "లో ఏర్పాటుచేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలను పరిశీలించారు. అందులో భాగంగానే పిపిఓ లకు ఓపీఓ లకు ఎలక్షన్ డ్యూటీ పద్దతువంటి ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఎన్నికల అధికారి కలెక్టర్ తగినటువంటి సూచనలు ఇచ్చారు .ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ సామాగ్రి చెక్ లిస్ట్ ప్రకారం సరిగా ఉన్నాయా లేవా చెక్ చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జోనల్ అధికారులకు ,రూట్ అధికారులకు తెలియజేయాలి .ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి ఎలక్షన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. .ఎలాంటి అవకతవకలు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో "అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి" సీఈవో రామ్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, తదితర మండల అధికారులు ,పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు హాజరు కాని ముగ్గురు ఉద్యోగులు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో విధులకు గైరాజరైన ముగ్గురు ఉద్యోగం సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఏరా ఇలా ఉన్నాయి గ్రామపంచాయతీ మొదటి దశ ఎన్నికలలో జడ్పీహెచ్ఎస్ మెట్పల్లిలో పనిచేస్తున్న వంగపల్లి రఘుతిరావుకు పిఓగా విధులు కేటాయించారు, అలాగే జగిత్యాల జూనియర్ కాలేజ్ లో పనిచేస్తున్న వెగళం హేమా కు పి ఓ గా,,ధర్మపురి జూనియర్ కాలేజీలో పనిచేస్తున్న పి రాధా కు పిఓగా మొదటి దపా ఎన్నికలలో విధులకు వీరు విధులకు హాజరు కాకపోవడంతో వీరికి గతంలో కలెక్టర్ సత్యప్రసాద్ సోకాజ్ నోటీసులు పంపించారు ఎలాంటి జవాబు రాకపోవడంతో కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం సస్పెండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## ఎన్నికల విధులకు హాజరుకాని 27 మంది ఉద్యోగులకు షోకాజ్

**ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల విధులకు గైరహాజరైన 27 మంది ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు జారీ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 6 గురు పీ ఓ లు కాగా 21 మంది ఓ పి ఓ లు ఉన్నారు ల. వీరందరికీ షో కాజ్ నోటీసులు జారీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడాలి

**మెడికల్ కళాశాల భవనానికి 40 కోట్లు నిధులు మంజూరు**

**కోరుట్ల లో వంద పడకలుగ నిర్మించుకో**

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నా వెంట వస్తే నిధులు ఇప్పిస్తా**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మెడికల్ కళాశాలకు 40కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తెలుసుకొని మాట్లాడాలని జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా అని 1978, 1988 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉన్నది అన్నారురాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు. రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు కృషి చేశా అన్నారు. రాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది అన్నారు నాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు, బోధన సిబ్బంది నీ విద్యార్థుల మేలు కోసం కల్పించాను. మెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర్ణంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి..కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం అన్నారు 2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ. 14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి అన్నారు నిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి..కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారు అన్నారు మెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి అన్నారు230 పడకల నూతన హాస్పిటల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం. అన్నారుకోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారు అన్నారుకోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి.. రోగులకు వసతులు కల్పించాలనీ కోరుట్ల 100 పడకల ఆసుపత్రి చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారుకోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా.. మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు.

# చిట్యాల మండలంలో గెలిచిన కొత్త సర్పంచులు వీరే..

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**
తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలోని 18 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారి వివరాలు ఇలా.. పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం (కాంగ్రెస్), చిన్నకాపర్తిలో ఆవుల సుందర్ యాదవ్ (కాంగ్రెస్), వనిపాకలలో కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), బొంగోనిచెర్వులో కట్ట ఆశయ్య (కాంగ్రెస్), వట్టిమర్తిలో మేడి శ్రీలత (కాంగ్రెస్), నేరడలో మిరియాల వెంకటేశం (కాంగ్రెస్), సుంకెనపల్లిలో ఆవుల సునీత (కాంగ్రెస్), ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ (కాంగ్రెస్), పిట్టంపల్లిలో అందె అండాలు (కాంగ్రెస్), ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీ (కాంగ్రెస్), తాళ్లవెల్లంలలో జోగు సురేష్ (కాంగ్రెస్), ఆరెగూడెంలో నాగంపల్లి శ్యాంసుందర్ (కాంగ్రెస్ రెబల్) అభ్యర్థులు విజయం సాధించారు. గుండ్రాంపల్లిలో బత్తుల లక్ష్మీప్రసన్న (బీఆర్ఎస్), ఏపూరులో పాలెం మహేష్ (బీఆర్ఎస్), వెంబావిలో గుణగంటి అలివేలు (బీఆర్ఎస్), పేరేపల్లిలో రూపని సోనియా (బీఆర్ఎస్), బోయగుబ్బలో రేగులగడ్డ స్వామి (బీఆర్ఎస్), వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి (సీపీఎం) సర్పంచ్ అభ్యర్థులుగా ఘన విజయాన్ని సాధించారు. మండలంలో మొత్తం 18 సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 5, సీపీఎం 1, కాంగ్రెస్ రెబల్ 1 స్థానాల్లో గెలుపొందారు.

# ప్రజా తీర్పును శిరసా వహిస్తాము

### బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్

**కట్టంగూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త,** ప్రజా తీర్పును శిరసా వహిస్తామని కట్టంగూరు గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుచ్చాల నాగమ్మవెంకన్నగౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ప్రజలు ఏ బాధ్యత ఇచ్చినా కూడా ఆ బాధ్యతను తాము తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. తాము ఓటమితో కుంగిపోకుండా మరింత సేవ చేసి ప్రజలకు చేరువవుతామని అన్నారు. ప్రజా సేవ తమ ధ్యేయమని, తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. దాదాపు మాపై నమ్మకంతో తమ అమూల్యమైన ఓట్లు వేసిన కట్టంగూర్ మండల కేంద్రంతోపాటు, గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ, పద్మశాలికాలనీ, అంబేద్కర్ నగర్, రామ్ నగర్, అంబటివాగు, మిరసాహెబ్ గూడెం ప్రజలకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్ని రోజులపాటు తమ వెంట ఉండి తమ కోసం శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయండి, నేనూ సహకరిస్తా...

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇల్లందుల లింగస్వామి సర్పంచిగా, మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి తల్లి వడ్డే అండమ్మ ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయన సహాయ సహకారాలు అందించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రసిద్ధ దేవాలయానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అనుసంధానంగా ఉన్నటువంటి ఎల్లారెడ్డి గూడ గ్రామంలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని, మీరు అందుకు కావాల్సిన ప్రణాళికలు కార్యా చరణలో పెట్టండి, నేనూ మీకు సహకరిస్తా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ఇరుముడి

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 13** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని శివాలయ దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు 45 రోజులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించి అయ్యప్ప భక్తులు శబరిమల బయలు దేరి వెళ్తున్న సందర్భంగా ఇరుముడి మహోత్సవాన్ని గురుస్వామి గోపిశెట్టి గిరి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు గోపిశెట్టి గిరి గురు స్వామి ఆశీస్సులతో యువ కిరణ్ స్వామి సంతోష్ స్వామి రాజు స్వామి ఉప్పలయ్య స్వామి రమేష్ స్వామి శంకర్ స్వామి బాలకృష్ణ స్వామి సంజయ్ స్వామి రామస్వామి స్వామి స్వాములు శబరి కి బయలుదేరారు

# ఘనంగా గంగామాత మండల పూజ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పట్టణంలో గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో గంగా మాత ఆలయంలో శనివారం గంగా మాత మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉద్నయ పురోహితులు మిదుమోళి శర్మ వేదమంత్రాలతో గంగామాతకు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేక పూజలు, హోమము అనంతరం హారతి,తీర్థ ప్రసాద అనంతరం అన్న ప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజేష్, ముఖ్య సలహాదారులు పర్మి నరసయ్య, కుడుముల సాయన్న, మాన్కాల పోచయ్య, మగిడి సురేష్, ఆర్మూర్ గంగన్న, పారుపల్లి కిషన్, మాన్కల గంగాధర్, పారిపెల్లి రమేష్ , ఆర్మూర్ రంజిత్, నాగయ్య, దీపక్, పోచయ్య, మిట్టి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునిటీ సమస్య పరిష్కరించాలని మండల వాసులు

**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.**



మంగపేట మండలంలోని పూరేడిపల్లి గ్రామ రైతులు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని శనివారం కలసి గ్రామాలలోని సాగునీటి సమస్యను చెప్పడం జరిగింది మల్లూరు ప్రాజెక్టులోని లాకులు వద్ద 25 మీటర్ల లోతు ఉన్న కారణంగా లాకులు వద్ద చెత్తాచెదారం నిండి నీళ్లు కాలువలకు రాకపోవడం జరుగుతుందని రైతులు లక్ష్మణ్ బాబుకి వివరించారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు వెంటనే స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో పరిస్థితిని వివరించి రైతుల పంట పొలాలు నీళ్లు అందని పరిస్థితి ఉన్నది కాబట్టి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపి లాకు లను క్లియర్ చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరడం జరిగినది. అయన వెంట మంగపేట పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాకులమర్రి శ్రీలతను సన్మానించిన అయ్యప్ప స్వాముల బృందం

**ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 13,** ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కాకుల మర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావును తన నివాసంలో శనివారం శివాలయం అయ్యప్ప స్వామి కుటిరం స్వాములు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు వారి కుటీరం వద్ద త్రాగునీటి కొరకు బోరు,, రోడ్డు ,ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, కనీస వసతులను ఏర్పాటు చేయాలని కోరగా, వారు తక్షణమే స్పందించి వీలు అయినంత త్వరలోనే వసతులు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్పలు గురుస్వామి పాలకుర్తి పాపయ్య, బట్ట నర్సింహారావు ( బిరా బిరా), కునారపు సత్యం, వసంత రమేష్, బట్ట నవీన్, రామెల్ల గోపి, తిప్పన బోయిన నాగరాజు, పెద్దబోయిన ఆనంద్, కునారపు యోగి, చింతల విజయ్, చింటూ, కూరుకు సాంబయ్య, మాచర్ల శ్రీకాంత్, గణపతి, రంజిత్, రాములు, ప్రవీణ్, సర్దార్, రవితేజ, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరికలు

### కాంగ్రెస్ లో చేరిన మేడిపల్లి సర్పంచ్.

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామ సర్పంచ్(స్వతంత్ర )కడారి రాజేష్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా..ఆయనకు జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వా నించారు. ఈసందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ.. నూతనంగా గెలు పొందిన సర్పంచ్ లకు గ్రామాల అభివృద్ధి లో అండగా ఉంటానని, సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెటుపల్లి పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ

### స్వామివారికి పంచామృత అభిషేకాలు

### భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** పటణం లోని గోల్ హన్మన్ వద్ద శనివారం అయ్యప్పస్వామి పడిపుజ కన్నెస్వామి తాటికొండ రణదిర్, తాటీకోండ జయకృష్ణ ల స్వగృహంలో పడిపుజను చేసుకోగ గురుస్వామి మారుతి చారి కరక మములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు ఎలిగేటీ రమేష్, అంకతి భరత్ కుమార్, బసెట్టి హరిష్, ప్రసాద్, శ్రీనివాస్, ఎం చందర్ , అరె రమేష్, పుప్పాల రాజేష్, సోమ నరేంధర్ , కట్ట భూమేష్, కట్ట పవన్, తాటికోండ రామకృష్ణ, ఎనగందుల ఉదయ్, కోరుట్ల రాజు, జెట్టీ ప్రశాంత్ , రామగిరి మణిదిఫ్, ముక్క కృష్ణ భరత్, ఎలగందుల అఖిల్, బొబ్బిలి రాజశేఖర్, వెంకటేష్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.ఇల్లంతకుంటతో పాటు బోయినిపెల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో ఈ నెల 14 వ తేదీన ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910, ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు.ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు.బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్లు,ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు.ఓట్ల లెక్కింపు,పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ,నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

..గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన వాహనాల్లో అధికారులు, సిబ్బంది సామగ్రితో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, డీపీఓ షరీఫుద్దిన్,ఎంపీడీఓ లక్ష్మీ ృనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు..

## రోగులకు మెరుగైన సేవలందించాలి



**ఇల్లంతకుంట,ప్రభాతవా**

మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోఉన్న పల్లె దవాఖానను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వైద్యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్,ఓపీ రిజిస్టర్,మందులు ఇచ్చే గది,వ్యాక్సిన్లు,మందుల స్టోర్ రూంలో పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలోశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు.డాక్టర్,సిబ్బంది అందుబాటులోఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రేస్ సర్పంచ్ ల గెలుపుతోనే గ్రామాల అభిరుద్ధి

**కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాత వార్త :**

కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపు తోనే గ్రామాల అభిరుద్ధి చెందు తయాన్ని గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం మండలంలోని గుంజేడు ముసలమ్మా దేవాలయంలో స్థానిక సంస్థలో గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్స సర్పంచ్ లు గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. మండలం లోని 24 గ్రామ పంచాయితీలలో ఆరు గ్రామ పంంచాయితీలు కార్లయి, కోనాపురం, సాదిరెడ్డిపల్లి, మొండ్రాయి గూడెం, ఎంచగూడెం, రేన్య తండా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఎకగ్రీవం సర్పంచ్ అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా శాలువాలు కప్పి అభినదించారు. మిగతా 18 గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్యర్డు లను గెలిపించాలని ప్రచారంలో ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు తెలుపుతూ అధికారంలో వచ్చిన నుండి మండలంలో వందల కొద్ది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. కొత్తగూడ మరియు గంగారం మండలాలకు 1000 ఇందిరమ్మ ఇచ్చా ను అని అన్నారు. ప్రతి గ్రామానికి బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం చేయలేదని అన్నారు.18 గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి లను గెలిపించాలని ప్రచారం కు వచ్చిన మంత్రి సీతక్క కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు ఇచ్చిన మాట కు కట్టు బడి పని చేస్తున్నా అని అన్నారు. కొత్తగూడ, గంగారం రోల్డ్ మాడల్ మండలాలుగా తీర్చి దిద్దుతానని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్డు లను ఓటు వేస్తే మురిగి పోవుడే తప్పా, దేనికి ఉపయోగం లేదని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు , గూడూరు సర్కిల్ సిఐ సూర్య ప్రకాష్ , ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డీఈవో ను కలిసిన టి ఆర్ టి ఎఫ్ నాయకులు

**డిసెంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:హనుమకొండ జిల్లా నూతనంగా డి ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన గిరిరాజ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు కలిసి శాలువా మరియు బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ టి ఎఫ్ చీఫ్ పాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ లూనావత్ నరేందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుండు సదానందం, అధ్యక్షులు బాసిరి రాజి బాపురావు, మరియు ఎస్. రవీందర్ కలిసి పలు అంశాలపై డీఈఓ తో చర్చించడం జరిగింది. డీఈఓ కూడా సమస్యల సాధన పట్ల టి ఆర్ పి ఎఫ్ యొక్క సహకారం కావాలని, అట్లాగే తనవంతు సహకారం అందిస్తానని, జిల్లాలో ఉన్నటువంటి విద్యా సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.




## సారంపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్.




**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లను సందర్శించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎందరు ఓటర్లు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు కోసం సిద్ధం చేసిన వీల్ చైర్, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఓటింగ్, పూర్తి అయిన తర్వాత చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీ ృనారాయణ, ఎంపీఓ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక టోర్నీలో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యాంగ క్రీడాకారిని అర్చన

సిరిసిల్లకు చేరుకున్న అర్చన ను వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



శ్రీలంకలో ఈనెల 6, 7 తేదీలలో జరిగిన ఫస్ట్ సౌత్ ఆసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్షిప్ మెన్ , ఉమెన్ టోర్నీలో సిరిసిల్లకు చెందిన అర్చన పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. శనివారం సిరిసిల్లకు చేరుకున్న అర్చనను సిరిసిల్ల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం సిరిసిల్ల స్త్రీ శిశు సంక్షేమ వయోవృద్ధుల దివ్యాంగుల శాఖలో మల్టీ టాస్క్ విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగంతో విధులు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ సాయి క్రీడల్లో అవకాశం దక్కించుకున్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన అర్చనను తమ శాఖ ఆధ్వర్యంలో శ్రీలంక లో జరిగిన ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రభుత్వం పంపిందని తెలిపారు . కుటుంబ పోషణ తో పాటు ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూ క్రీడల పట్ల మక్కువతో కేవలం ధైర్యం అనే సాధనంతో ముందుకు సాగుతున్నారు. ఏడుగురు క్రీడాకారుల జట్టుతో శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని డిప్లమా ఆఫ్ అచీవ్మెంట్ అవార్డుతో బంగారు పతకం సాధించారు. తన కోచ్ సాయి అందించిన మెలుకువలతో విజయం సాధించడం జరిగిందని అర్చన పేర్కొన్నారు. స్పాన్సర్స్ దొరికితే ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొనేందుకు కృషి చేస్తానన్నారు. సిరిసిల్ల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది శాంతి ప్రకాష్ శుక్ల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాధాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు ఝాన్సీ శుక్ల, ఎల్లే సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-ఎన్నికలు నిర్వహణకు 853 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ ,946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (57) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు



తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్‌లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యక లాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎం సి సి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల పరిశీలించిజిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడాలి

- మెడికల్ కళాశాల భవనానికి 40 కోట్లు నిధులు మంజూరు
- కోరుట్లలో వంద పడకలుగా నిర్మించుకో
- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నా వెంట వస్తే నిధులు ఇప్పిస్తా
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మెడికల్ కళాశాలకు 40కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తెలుసుకొని మాట్లాడాలని జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా అని 1978, 1988 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉన్నది అన్నారు. రాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు.రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు కృషి చేశా అన్నారు.రాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది అన్నారు నాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు,బోధన సిబ్బంది నీ విద్యార్తుల మేలు కోసం కల్పించాను.మెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర్ణంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి..కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం అన్నారు 2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ. 14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి అన్నారు నిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి..కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారు అన్నారు మెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు.మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి అన్నారు230 పడకల నూతన హాస్పిటల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం. అన్నారుకోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారు అన్నారుకోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి.. రోగులకు వసతులు కల్పించాలనీ కోరుట్ల 100 పడకల ఆసుపత్రి చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారుకోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా.. మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు.కల్వకుంట్ల సంజయ్ తో కాకపోతే నా దగ్గరకు రా,ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి తో, ప్రభుత్వంతో మాట్లాడి అభివృద్ధి కి నిధులు ఇప్పిస్తాకోరుట్ల పేషెంట్లు జగిత్యాల ఆస్పత్రులకు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖాన ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు.రోల్లవాగు కు గేట్లు పేట్టాలంటే 52 వేల చెట్లు నాటాలి.. కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా రావాల్సి ఉంది అన్నారు ఇప్పుడు గేట్లు బిగిస్తే అడవి మునిగిపోతుంది అన్నారు రాజకీయాలు పక్కన పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్న అన్నారు పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ది కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నా నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చేస్తున్న అన్నారుమాజీ జెడ్పీ చైర్మన్ జిల్లా పరిషత్ నిధులతోజగిత్యాల మండలంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారో చెప్పాలి,సొంత గ్రామంలో ఎన్ని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగింది చెప్పాలి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యదిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ ఎఫ్ సి ఎస్ చైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావుకోరే గంగమల్లు ప్రభత్ సింగ్ ఠాగూర్ కూతురు రాజేష్ క్యాదసు నవీన్ అహమ్మద్ రామకృష్ణ రెడ్డి జి.వేణు ఏనుగుల రాజు గట్టు రాజు ఈశ్వర్ గౌస్ జంగిలి శశి చిట్ల మనోహర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్

-అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోరెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పటిష్ట బందోబస్త్ మద్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరిగిందని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు.. కోడిమ్యాల, బీర్పూర్, సారంగాపూర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూ షన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టనలు జరగకుండా 57 రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త







నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ జీవరత్నం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.ఇటీవలే జిల్లా కార్యవర్గం నూతనంగా ఏర్పడిందని అందులో భాగంగా నియోజకవర్గంలో కొన్ని పోస్టులకు నూతన కార్య వర్గంను ఎన్నుకొని భర్తీ చేయాల్సి వచ్చింది పేర్కొన్నారు.అందులో జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెవరెండ్ అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభుచరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు .కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ అపోస్తులు సిల్వన్, నియోజకవర్గం సెక్రటరీ పాస్టర్ కాలేబు,ట్రెజరర్ పాస్టర్ సంతోష్ తోపాటు నియోజకవర్గంలోని పాస్టర్స్ పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శనివారం జగిత్యాల లో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న 4 కేంద్రాలైన శ్రీనిధి, గౌతమ, చైతన్య మరియు ప్రభుత్వ పురాతన పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత ఆకస్మికంగా పరిశీలించారు.పరీక్ష జరుగుతున్న తీరును, కల్పించిన సౌకర్యాలను పరిశీలించి మరియు పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో అర్బన్ మండలం ఎమ్మార్వో రామ్ మోహన్, నవోదయ పరీక్ష కేంద్రాల ఇంచార్జి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- గ్రామాల్లోకి తరలిన పోలింగ్ సిబ్బంది
- ఎన్నికలు పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియలో భాగంగా రెండో విడత పోలింగ్ కి అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు సిబ్బంది సిద్దంగా ఉన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం వాగేశ్వరీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది చేరుకుని సామాగ్రిని తమకు కేటాయించిన గ్రామాల్లోని వార్డులకు తీసుకెళ్లారు. సాయంత్రం గ్రామాల్లోని పాఠశాలలకు వెళ్లి పోలింగ్ కి సంబంధించిన అన్నీ ఏర్పాట్లను చేసుకున్నారు. తిమ్మాపూర్ ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, తహశీల్దార్ కర్ర శ్రీనివాస రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌంటర్ల వారిగా, రూట్ల వారిగా, గ్రామాలు, వార్డుల వారిగా వాగేశ్వరీ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అప్పగించారు. డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, డీఆర్డీవో శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారి ఎంపీడీవో తో పాటు అక్కడున్న అధికారులకు పలు సూచనలు,



సలహాలు అందించారు. ఎన్నికలను పకడ్బంధీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ఆదివారం రాత్రి 9 గంటల్లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఉద్యోగుల వివరాలు అందించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కల్పించిన భోజన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఉద్యోగులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన రూట్ల బస్సుల్లో గ్రామాల్లోకి తరలివెళ్లారు.

# బస్తాకు నాలుగు కిలోలు, లోడుకు మూడు బస్తాలు

## రైతును నిలువు దోపిడీ చేస్తున్న ఐకేపీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన రైతు చెప్యాల సంతోష్ తాను పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చాడు. ఎన్నిసార్లు అడిగిన కేంద్ర నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, మిల్లు వాళ్ళు తీసుకోవడం లేదని అంటున్నట్లు రైతు వాపోతున్నాడు. రైతు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఒక బస్తా 40 కిలోల పేరు మీద నాలుగు కిలోల తరుగు తో బాటుగా ట్రాక్టర్ లోడ్ అయితే మరో మూడు బస్తాలు కట్ చేస్తున్నారని రైతు ఆవేదన చెందుతున్నాడు. మిల్లు వాళ్ళు తీసుకోవడం లేదని ఈ విధంగా అయితేనే ధాన్యం కొనుగోలు దిగుమతి అవుతుందని కేంద్ర నిర్వాహకులు రైతుతో అంటున్నట్లుగా వార్తకు తెలిపాడు. తాను పండించిన మొత్తం వరి ధాన్యం దాదాపుగా 150 బస్తాలు అవుతుందని రైతు చెబుతున్నాడు. నాణ్యమైన ధాన్యం అయినప్పటికీ కూడా బస్తా పేరు మీద నాలుగు కిలోలు ఒక ట్రాక్టర్ లోడ్ పేరు మీద మూడు క్వింటాళ్లు అంటే దాదాపుగా రైతు ఎంత మేరకు నష్టపోతున్నాడు అధికారులారా దయచేసి ఆలోచించండి. దీనికి రైతు ఒప్పుకుంటే మాత్రమే కొనుగోలు జరుగుతుందని నిర్వాహకులు అంటున్నట్లు చెప్యాల సంతోష్ ఆరోపిస్తున్నాడు.



# రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో ఆదివారం జరిగేరెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ తెలిపారు. శనివారం రోజున జగిత్యాల అర్బన్ మండలంలో ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారుఈ పర్యటనలో జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, ఎమ్మార్వో, ఎంపిడివో, ఎస్సై, ఎంపివో, జోనల్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**









చిగురుమామిడి మండలంలో పీచుపల్లి, లంబాడిపల్లి, రామంచ, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో అభ్యర్థులు సర్పంచ్ పోటీలో ప్రచారం ముమ్మరం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తమ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అంటున్నారు. తమ గుర్తులపై ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థిస్తున్నారు. రామంచ గ్రామంలో ఒంటెల కిషన్ రెడ్డి తన గుర్తు ఉంగరం పై ఓటు వేయాలని, లంబాడిపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాజిరెడ్డి తనకు కేటాయించిన లేడి పర్స్ గుర్తు పై ఓటు వేయాలని, గాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోటీలో ఉన్న సన్నీల్ల కవిత వెంకటేష్ కత్తెర గుర్తుపై ఓటు వేయాలని, పీచుపల్లి గ్రామానికి చెందిన పీచు సత్యనారాయణరెడ్డి టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరుతున్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని అభ్యర్థులు వేడుకుంటున్నారు. గ్రామాల్లో దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతామంటున్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

**ధర్మపురి, ప్రభాతవార్త.**



మార్గశిర మాసం శనివారం సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకొని, పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# వేములవాడ ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రాబోయే రోజుల్లో సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతరకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతూ శానిటే షన్ మెరుగు పరిచే చర్యలు చేపడుతున్నారు. భక్తులు సౌకర్యంగా, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.





# బిజెపి బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా గెలిపించండి

ఎంపి ఈటల రాజేందర్ సుడిగాలి పర్యటన..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 11న మొదటి దశలో కమలాపూర్ మండలంలో పంచాయితీ ఎన్నికలు పూర్తికాగా, మూడోవ దశ 17వ తేదిన నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో పంచాయితీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఈటల రాజేందర్ అనుచర గణం ఆయా గ్రామాలలో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి, వాగొడు రామన్నపల్లి గ్రామాలలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ తాను బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. రెండు సంవత్సరాల తర్వాత గ్రామాలలో అడుగుపెట్టిన ఈటల రాజేందర్‌కు ప్రజలు అభివాదం చేస్తూ, మహిళలు, పిల్లలు, పురుషులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా మీ నీడన రాజకీయ భిక్షపెట్టిన నాకు ఎనాడు మిమల్ని నేను వదిలి పోలేదు. మీరు మాయమాటలు నమ్మి మోసపోయారు. కొద్దిరోజులు దూరం ఉన్నాను. ఏడు సార్లు ఈ నియోజకవర్గంలో శాసనసభ్యునిగా గెలిపించిన నన్ను మీ అందరికి కృతజ్ఞతగా ఇప్పుడు జరుగుతున్న పంచాయితీ ఎన్నికలలో మిమ్మల్ని గెలిపించుకునే బరువు, బాధ్యత నాది అంటూ అభ్యర్థులకు, ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పాలన దక్షత లేక, పాలనగాడితప్పిందని, ప్రజల యోగక్షేమాలు ప్రభుత్వానికి పట్టడంలేదని ఇది ప్రజా ప్రభుత్వం కాదని, ఇది కాలయాపన ప్రభుత్వమని, వాయిదాల ప్రభుత్వమని ఈటల రాజేందర్ దుయ్యబట్టారు. పంచాయితీలకు ఈ నెల 30లోపు ఎన్నికలు జరుగుతేనే గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుండి నిదులు వస్తాయని ఆ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడు తాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలను గాలికి వదిలేసిందని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని, ఇప్పటికే పనులు చేసిన కాంట్రక్టర్లు బిల్లులు చెల్లించక ఉద్యోగులు దిగిపోయిన విశ్రాంతి ఉద్యోగు లకు ఇవ్వవల్సిన సొమ్ము ఇవ్వకుండా ప్రభుత్వం చతికిల పడి పోయిందని ఈటల దుయ్యబట్టారు. ప్రభుత్వంపై మొదటి విడుత ఎన్నికలలోనే ప్రజలు విముకత చాటారని, 50శాతం పంచాయితీ స్థానాలను గెలుచుకోలేకపోయిందని ఆయన అన్నారు. ఈ నెల 17న జరుగనున్న ఎన్నికలలో బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలి పించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు బండ భాగ్యశ్రీ రమేష్, విజయలక్ష్మి శ్రీధర్‌లతో పాటువార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్



వార్త

## హుజురాబాద్ బస్టాండ్ వద్ద ప్రమాద నివారణ చర్యలు

-- డివైడర్ల వద్ద రేడియం బోర్డుల ఏర్పాటు



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదాల నివారణకు మున్సిపల్ అధికారులు కీలక చర్యలు చేపట్టారు. రహదారి డివైడర్ల వద్ద, ముఖ్యంగా వాటి ప్రారంభ స్థానాల్లో, వాహనదారులకు హెచ్చరికగా ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... రాత్రిపూట డివైడర్లు స్పష్టంగా కనిపించేందుకు వీలుగా, వాటి ప్రారంభంలో ఉంచిన తెల్లటి రంగు వేసిన టైర్లకు రేడియం పట్టీలు వేసి అమర్చారు. చీకట్లో ఈ రేడియం మెరవడం వలన వాహనదారులు ముందుగానే డివైడర్‌ను గుర్తించగలుగుతారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

-- గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

-- వొడితల ప్రణవ్

**వీణవంక, ప్రభాత వార్త:** రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి, అభివృద్ధికి కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామాల అభ్యర్థులైన బేతిగల్ నుండి చిదురాల సరస్వతి దామోదర్, కనపర్తి నుండి అల్లపు పద్మ శ్రీనివాస్ రెడ్డి, వల్భాపూర్ నుండి అందె శ్రీమతి కుమార్, నర్సింగాపూర్ నుండి గూటం సమ్మి రెడ్డి, కిష్టంపేట నుండి అప్పాల తిరుమల శంకర్, గంగారం నుండి అంబటి రవళి సురేందర్ రెడ్డి, చల్లూరు నుండి ఏలే మధుసూదన్, శ్రీరాముల పేట నుండి కుర్మిండ్ల తిరుపతిల కు మద్దతుగా నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రచారానికి రాగా ఆ పార్టీ నేతలతో పాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆయన గ్రామాల ప్రజలను ద్దేశించి మాట్లా డుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాల మంజూరి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో ప్రజా పాలన ముందుకు సాగుతుందని అన్నారు. అంతే కాకుండా మిగిలినా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతుందని, అందుకని కాంగ్రెస్ అభ్యర్థులతో వార్డ్ సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, నేతలు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చొక్కా రావు, శ్రీపాల్ రెడ్డి, పర్లపెల్లి రమేష్, ప్రసాద్, తిరుపతి, సత్యనారాయణ, సంపత్, పుల్లూరి కుమార్, ఆజాస్, మందారపు నరేష్ లతో పాటు ఆయా గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## జీపీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

-- ఎంపిడిఓ సునీత



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ మండలంలో ఈ నెల 17న జరగబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారిని, హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలో ఉన్న మొత్తం 20 గ్రామాలలో ఎన్నికలు నిర్వహణ కోసం 196 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుజురాబాద్ మండలంలో 149 మంది సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేయగా ఉపసంహరణల అనంతరం 81 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. మండలంలో మొత్తం 240 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు 280 మంది, ఐదుగురు జోనల్ ఆఫీసర్లు, మొత్తం 20 గ్రామాలను 9 రూట్లుగా విభజించి ఒక్కొక్క రూట్ కు ఒక్కొక్క రూట్ ఆఫీసర్ ను నియమించినట్లు, 20 గ్రామాలలో 20 మంది రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆమె తెలిపారు. వీరంతా 16వ తేదిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి తమ పోలింగ్ సామాగ్రితో వాహనాల్లో ఆయా గ్రామాలకు తరలి వెళ్తారని ఆమె తెలిపారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

మర్రిపల్లిగూడెం రెండో వార్డ్ మెంబర్ ఐనుగాల ఐలుకొమురు ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో శనివారం చేరారు. మొదటి దశ ఎన్నికల్లో రెండో వార్డ్ మెంబర్ గా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందిన ఐలుకొమురు తన అనుచర గణంతో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా కొంత బలం చేకూరినట్లు అయింది. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వం ద్వారానే ప్రజలకు మేలు చేకూరుతుందని, అందుకే తాము కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, యువకులు భారీగా పాల్గొన్నారు.



## సర్పంచ్ బరిలో ఇంజనీరింగ్ పట్టభద్రుడు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం మూడవ దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ గ్రామంలో ఎస్సీ జనరల్ గా కేటాయించబడింది. అదే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ పట్ట భద్రుడైన పానుగంటి దిలీప్ నేను సైతం గ్రామాభివృద్ధికి కృషి చేయాలనే తపనతో స్వతంత్ర అభ్యర్థి గా సర్పంచ్ బరిలో కొనసాగుతున్నాడు. ఒక్క అవకాశం కల్పించండి... ఎన్నికల్లో విజయం సాధించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ప్రజలను అభ్యర్థించాడు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

కాకులమర్రి లక్ష్మణ్ బాబు, శ్రీలత.

**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త.** ములుగు జిల్లాలో సబ్ డివిజన్ ఏటూరునాగారం సర్పంచ్ గా అద్భుత విజయం సాధించిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, సతీమణి శ్రీలతని కమలాపురం బిఆర్ ఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన తర్వాత తమకు ఇంకా బాధ్యత పెరిగిందని వారు అన్నారు. ములుగు జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఏటూరునాగారం లో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఏటూరునాగారం సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి అద్భుతమైన విజయాన్ని సాధించిన ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సతీమణి శ్రీలతను కమలాపురం విచ్చేసిన సందర్భంగా వారిరువురిని అంబేద్కర్ సెంటర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, వలీబాబా, బి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బాన్ అలీ, పిఏసిఎస్ డైరెక్టర్ సిద్దం శెట్టి లక్ష్మణ్ రావు, మంగపేట మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య,పార్టీ సీనియర్ నాయకులు, ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, తాడూరి రఘు, పప్పోజు సత్యనారాయణ చారి, గుడిసేవ నాగేశ్వరరావు, భూక్యా రాజేష్,మంగపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి,పార్టీ సీనియర్ నాయకురాలు కాటూరి సుగుణ, ఉపాధ్యక్షురాళ్ల దేవనపల్లి అనురాధ, పంపాన పార్వతి,గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు ఎల్లంకి రాజేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, గ్రామ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి**

**-బిసి జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన రిజర్వేషన్ హామీ అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని బిసి జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ విమర్శించారు. పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ల కోసం ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ తెలంగాణాకు చెందిన ఎంపిల ఇంటి ఎదుట శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగరుషి అరుణ్ కుమార్, జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం, తాళ్ళ మనోజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని రెండేళ్లుగా నమ్మించి



కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. తమ ఉద్యమం ఆరంభం మాత్రమేనని జనవరి 10న పెద్ద ఎత్తున ఎంపిల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతీ ఎన్నికలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.

# డాక్టరేట్ అందుకున్న దుర్గం నగేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ డాక్టరేట్ అందుకున్నారు. సామాజిక సేవలో చేస్తున్న విశేష కృషికి గాను అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డును ఇటీవల ప్రకటించింది. శనివారం చెన్నైలో జరిగిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వార్షిక కాన్వోకేషన్‌లో నగేష్‌కు యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ పి.మాన్యువెల్‌తో పలువురు ముఖ్య అతిథులు ఈ పురస్కారాన్ని అందజేశారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం వంటి రంగాల్లో గత కొన్నేళ్లుగా దుర్గం నగేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ వేదికల దృష్టిని కూడా ఆకర్షించాయని, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష ్యంగా పలు సంస్థలతో నగేష్ కలిసి చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకొచ్చాయని కొనియాడారు. ఈ సందర్భంగా దుర్గం



నగేష్ మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మాత్రమే కాదు సమాజ మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపు అని అన్నారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీకి, గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ గౌరవం ఇప్పించిన డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్‌కు, తనను కన్న తల్లిదండ్రులకు, సహకరిస్తున్న సతీమణి ప్రమీలకు, సమతా ఫౌండేషన్ సమతా సైనికుల సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# నేడే రెండవ విడత ఎన్నికలు

**7మండలాలు 144 గ్రామపంచాయతీ 1276 వార్డులు**

**10 గ్రామ పంచాయతీలు 330 వార్డులు ఏకగ్రీవం**

**134 గ్రామపంచా యతీలలో ఎన్నికలు**

**521 మంది సర్పంచ్ అభ్యర్థులు**

**946 వార్డులకు ఎన్నికలు**

**2662 మంది వార్డు అభ్యర్థులు**

**బరిలో 853 మంది పోలీస్ సిబ్బంది**

**ఎన్నికలలో విధులు 57 రూటు మొబైల్స్**

**రెండో దఫా లో 212092 మంది ఓటర్లు**

**పకడ్బందీఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




స్థానికనిక ఎన్నికలలో సర్పంచ్, వార్డు లకు పోటీ చేసే అభ్యర్థులు హోరాహోరీ ప్రచారాలతో పాటు పలు వాగ్దానాలు చేసి ఓటర్లను మచ్చిగా చేసుకోవడానికి బాండు పేపర్లు రాసి ఇవ్వడంతో పాటు అనేక హామీలు ఇవ్వగా ఓటార్లు వారి అభిప్రాయాలను ఓట్ల రూపంలో వ్యక్తం చేయనున్నారు అభ్యర్థులు మాత్రం నేనే గెలుస్తాను నాకే ఓటు వేసి గెలిపిస్తారూ అంటూ ఓటర్ల మీద గట్టి నమ్మకంతో సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థులు గట్టి నమ్మకంతో ఉన్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో మూడు దాపాలుగా ఎన్నికలు జరగనున్నవి. కాగా జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు ఉండగా 3536 వార్డులు ఉన్నాయి. జిల్లాలో 6072 63 మంది ఓటర్లు ఉన్నారు. ఈనెల 11 న మొదటిదప కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాలలో ఎన్నికలు పూర్తయినాయి. కాగా ఈ నెల 14 ఆదివారం రెండవ విడత నిర్వహించే ఎన్నికలలో 144 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 10 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే 1276 వార్డులు ఉండగా ఒక వార్డుకు నామీ నేషన్ దాకలు కాలేదు కాగా 330 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 134 గ్రామపంచాయతీలకు , 946 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాగా రెండవ విడతలో 946 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహించనున్నారు. కాగా రెండవ దఫాలో ఏడు మండలాలు ఉండగా జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల అర్బన్ జగిత్యాల రూరల్ సారంగాపూర్ బీర్పూర్ రాయికల్ చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల కొడిమ్యాల మండల లో ఎన్నికలు జరగనున్నాయి. రెండవ దఫా నిర్వహించే ఎన్నికలలో జగిత్యాల అర్బన్ మండలంలో 9727మంది ఓటర్లు ఉండగా జగిత్యాల రూరల్ లో 46020మంది, రాయికల్ మండలంలో 39,412 సారాంపురం మండలంలో 20 466 బీర్పూర్ మండలంలో 17738 మల్యాల మండలంలో 40, 307 మంది , కోడిమ్యాల మండలంలో 38,422 మంది ఓటర్లు ఉన్నారు . కాగ ఎన్నికల నిర్వహణకు ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 853 మంది పోలీస్ సిబ్బందినీ నియమించారు. కాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటి చేస్తున్న అభ్యర్థులు గత పది రోజుల నుండి వారి వారి గెలుపుకై అహర్నిశలు శ్రమించడంతోపాటు మద్యం విందులు పలు హామీలు గెలిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని బాండ్ పేపర్ల మీద పలు వాగ్దానాలు రాసి ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు కుల సంఘాలకు గెలిచిన వెంటనే నూతన భవనాలు కట్టిస్తామని అనేక హామీలు ఇచ్చారు . ప్రతిరోజు ఓటర్ల ఇండ్లలోకి అనేకసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థి ంచడం జరిగింది. కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి గెలిపిస్తా రో అని భ్యర్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వేచి చూస్తున్నారు.కాగా నేడు ఆదివారం నిర్వహించే రెండవ దఫా ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు అనంతరం ఓట్ల లెక్కింపు చేసిన అనంతరం సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు ఓటమి తెలిపి అనంతరం వార్డు సభ్యుల నుండి ఒకరిని ఉపసర్పంచినీ. ఎన్నుకుంటారు. బాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థి పది రోజు నుండి గ్రామాలలో యువతను వెంట పెట్టుకొని పొద్దున సాయంత్రం మధ్యాహ్నం ఓటు అభ్యర్థించడానికి ప్రతి ఇంటికి వెళుతూ కొందరైతే ఏకంగా కాళ్లు మొక్కుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఎంతో ప్రాదయపడ్డారు కొందరైతే డబ్బులు మద్యం దావతులు ఇవ్వడంతో పాటు గెలిచినంక గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని హామీలు ఇచ్చారు ఒక్కొక్క గ్రామంలో ఇద్దరి నుండి మొదలుకొని ఐదుగురు ఎనిమిది 12 మంది వరకు సర్పంచి పదవికి పోటీ చేస్తున్నారు వారి వారి గెలుపుపై వ్యూహాలు పన్నుతూ ఓటర్లను మచ్చక చే సుకోవడానికి సర్వప్రయత్నాలు చేసినారు కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి ఎవరి నీ గెలిపిస్తారో తెలియడంలేదని సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఎవరింటికి పోయినా నీకు ఓటు వేస్తామని ఓటర్లు హామీలు ఇస్తున్నారు కానీ ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో న ని అయోమయంలో అభ్యర్థులు వేసి చూస్తున్నారు.

# పెద్దపల్లి వార్త

## 2వ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 14న రామగుండం కమిషనరేట్ పరిధిలో 2వ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో పెద్దపల్లి జోన్ పరిధిలోని పాలకుర్తి, అంతర్గాం, జూలపల్లి, ధర్మారం మండలాలల్లో, మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి ,కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ఈ సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు. 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.

## అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సందర్శించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు బసంత్ నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో సిమెంట్ తయారీ ప్రక్రియ మొదటి దశ నుంచి చివరి దశ వరకు ఎలా జరుగుతుందో విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సిమెంటు తయారీలో ఉపయోగించే ముడి సరుకులు ఏమిటి, అవి ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు, దశల వారీగా ఏ విధమైన ప్రాసెస్ జరుగుతుందో అన్నీ కూడా ప్రాక్టికల్‌గా పరిశీలించారు. ఫ్యాక్టరీలోని ఉద్యోగులు ప్రతి దశను విద్యార్థులకు శ్రద్ధగా, అర్థమయ్యే విధంగా వివరించారు. ఉత్పత్తి ప్రతి దశను ప్రాక్టికల్‌గా చూపించడంతో పాటు, వివిధ తయారీ ప్రక్రియలకు సంబంధించిన నమూనాలను కూడా వారికి పరిచయం చేశారు. ఫ్యాక్టరీ సందర్శన సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు మరియు పాటించవలసిన సేఫ్టీ నియమాలను స్పష్టంగా వివరించి, సేఫ్టీ కిట్‌ను తప్పనిసరిగా ధరింపజేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సా హంతో ప్రశ్నలు అడుగుతూ ప్రతి విషయాన్ని ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్శన ద్వారా సిమెంటు తయారీ విధానం, దానికి అవసరమైన ముడి సరుకులు వంటి అనేక విషయాలపై వారు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ వైస్ ప్రిన్సి పల్ ప్రియాంక, సైన్స్ టీచర్ సదయ్య, పీటీ మంజుల విద్యార్థుల వెంట ఉన్నారు. ఇలాంటి విలువైన విద్యా కార్యక్రమానికి అవకాశం కల్పించినందుకు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విద్యా సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు కోరుకున్నారు.

# గంధం నరేష్ బాబుకు డాక్టరేట్ ప్రధానం

### సామాజిక సేవ, మిమిక్రీ, రంగంలో అత్యున్నత సేవలు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి గంధం నరేష్ బాబుకు గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేశారు ఈ మేరకు అమెరికాలోని గ్లోబల్ హ్యూమన్ ఫేస్ యూనివర్సిటీ నరేష్ బాబు సేవలను గుర్తించి తమిళనాడులోని చెన్నైలో డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు డాక్టర్ కె ఆర్ ఆనంద్ కుమార్ డాక్టర్ కె వలర్మతి డాక్టర్ ఎం రజిని డాక్టర్ సుకుమార శుభాశీష్ సాహు ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన గంధం నరేష్ గత పది సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు మిమిక్రీ రంగంలో రాణిస్తున్నారు నిరుపేదలకు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను ఆయన చేపట్టారు రోడ్డుపైన బిక్షాటన చేసుకునే వారికి నిరాశ్రయులైన వారికి ఆయన చేయూతను కల్పించి మానవత్వాన్ని చాటుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి మిమిక్రీ చేస్తూ ఎన్నో సభలు సమావేశాలలో నవ్వుల వర్షాన్ని కురిపించారు ఆయన అందిస్తున్న సేవలను అమెరికాలోని గ్లోబల్ హ్యూమన్ ఫేస్ యూనివర్సిటీ గుర్తించి శనివారం చెన్నైలో డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు ఈ



సందర్భంగా గంధం నరేష్ మాట్లాడుతూ ఈ పట్టాతో మరింత బాధ్యత పెరిగిందని ఇంకా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు మిమిక్రీ తోమరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు ఈ సందర్భంగా తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంభోజి శేఖర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ .ప్రేమ్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ సినీ పాటల రచయిత పుస్తక రచయిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ రాష్ట్ర కోశాధికారి ఎలిగేటి మల్లేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు

# చొప్పదండి వార్త



## రెండవ విడత ఎన్నికలకు బయలుదేరిన సిబ్బంది

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలంలో రెండవ విడత ఆదివారం రోజు జరగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో శనివారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సర్పంచ్, వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్లు సామాగ్రిని విధుల నిర్వహించ సిబ్బందికి అందజేశారు, ఈ సంద ర్భంగా ఎన్నికల అధికారులు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్ష పాతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సామాగ్రితో పాటు సిబ్బందిని ప్రత్యేకించిన వాహ నాలలో పోలింగ్ కేంద్రాలకు పూలు సిబ్బంది వస్తువు ద్వారా తరలించారు, మల్యాల మండలంలో ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు ప్రవేశ పరీక్షకు 6,892 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ప్రవేశ పరీక్షకు 5113 మందు విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు 1779 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 1497 మంది విద్యార్థులు జగిత్యాల జిల్లాలో 1858 పెద్దపల్లి జిల్లాలో 737 రాజన్న సిరిసిల్ల జిల్లాలో 671 సిద్దిపేట జిల్లాలో 159 హనుమకొండ జిల్లాలో 58 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 133 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు ప్రవేశ పరీక్ష ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరీక్ష కేంద్రాలను పరిశీలించారు నవోదయ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు

## సీఎం ఫుట్ బాల్ మ్యాచ్‌నీ తిలకించిన నేతలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుడ్ బాల్ మ్యాచ్ని పలువురు నేతలు తిలకించారు ఈ మేరకు హైదరాబాదులోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న అంతర్జాతీయ ఫుట్ బాల్ లెజెండ్ లియోనల్ మిస్సితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యల నిర్వహిస్తున్న అత్యంత చారిత్రాత్మక మ్యాచ్ని వీక్షించేందుకు కరీంనగర్ జిల్లా నుండి పలువురు ముఖ్య నేతలు తరలి వెళ్లారు ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లయ్య మానకొండూర్ శాసనసభ్యులు కొవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి మ్యాచ్ని తిలకించారు

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 13



నకిరేకల్ మండలం ఆర్లగడ్డ గూడెంలో శనివారం నాడు అయ్యప్ప మాలధారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు భవాని స్వాములకు కర్నాటి సక్కుబాయి మాత స్వామి కుమారుడు శివశంకర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యులకు అదృష్టం కలియుగ దైవం శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి నీ నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు నిత్యం ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి నామస్మరణం చేయాలి ఈ పూజా కార్యక్రమం గురు స్వామి రావిరాల దయాకర్ స్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి శేషరాజుపల్లి వీరస్వామి. వరికుప్పల .వెంకన్న స్వామి. గోగుల సైదులు .ఆలకుంట్ల శ్రీను. ఎరుకల సైదులు గౌడ్ స్వామి .సిరికొండ యాదగిరి స్వామి. సిరికొండ రామస్వామి. సిరికొండ లక్ష్మణస్వామి. వరికుప్పల యాదగిరి స్వామి. దొంత నవీన్ స్వామి. దంత రాకేష్ స్వామి .వరికుప్పల బాలకృష్ణ స్వామి. శివరాత్రి సైదులు స్వామి .గోగుల ఎల్లయ్య స్వామి. రాకేస్వామి. వరికుప్పల ప్రవీణ్ స్వామి. భక్తులు .గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు

## 85ఏళ్ల వయసు... నాలుగో పర్యాయం సర్పంచ్

చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సీపీఎం పార్టీ బలపర్చిన బొంతల చంద్రారెడ్డి తన సమీప ప్రత్యర్థి అంతటి నర్సింహా గౌడ్ పై 307 ఓట్లతో విజయం సాధించారు. ఆయన 85 ఏళ్ళ వయస్సులో విజయంను సాధించారు. ఆయన ఇదే గ్రామ పంచాయతీకి మూడు పర్యాయాలు పద్నాలుగేళ్ల పాటు సర్పంచ్ గా పనిచేశారు. మళ్ళీ ఆయన ప్రస్తుతం నాలుగోసారి గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికయ్యారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ మృతిచెందగా మృతుని కుటుంబాన్ని మాల మహానాడు నాయకులు పరామర్శించారు ఈ మేరకు మృతురాలి కుమారుడు మేకల శ్రీనివాసు ను ఓదార్చారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి కూన మల్ల చంద్రయ్య చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు సంభోజి సునీల్ ఉపాధ్యక్షులు కుమార్ కనమల చందు యువ నాయకులు కడారి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

## మేకల శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ తల్లి లచ్చవ్వ మృతి చెందడంతో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ఫోన్లో పరామర్శించారు లచ్చవ్వ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి మనోధైర్యాన్ని కలిగి ఉండాలని కోరారు ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

# తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ గ్రహీతలు

**- జోగులాంబ గద్వాల్ సెమినార్‌లో ప్రతిభ**
**- కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ చేతుల మీదుగా ప్రదానం**

వేములవాడ, ప్రభాతవార్త:

తైక్వాండోలో ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్‌లు సాధించారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సందోష్ కుమార్ తెలిపారు. శనివారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పుంసే సెమినార్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ తీసుకున్నారన్నారు. కొరియన్ ఎంబసీ మెంబర్, ఇంటర్నేషనల్ రెఫ్రి, మాస్టర్ వాన్ యంగ్ లీ చేతుల మీదుగా మంగళగిరి శ్రీనివాస్ (సుద్దాల), రాచకొండ విజయసింహాచారి (నాంపల్లి), అవధూత రజనీకాంత్ (వేములవాడ), దండుగుల తిరుపతి (నాంపల్లి), దండుగుల దేవయ్య



(నాంపల్లి), దండుగుల శంకర్ (నాంపల్లి), లోలపు రాజు (నాంపల్లి)లు బ్లాక్ బెల్ట్, సర్టిఫికేట్ పొందారని సంతోష్ కుమార్ తెలిపారు. బెల్ట్‌లు సాధించిన ఏడుగురిని కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీతోపాటు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ హరిలు అభినందించారు.

## వృద్ధాశ్రమం సందర్శించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని అమృత వర్షిని వృద్ధ ఆశ్రమమును శనివారం సాయంత్రం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అమృత వర్షిణి వృద్ధ ఆశ్రమం లోని వృద్ధులకు చలి దుప్పట్లు, చలి టోపీలు వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మదరబోయిన శ్రీనివాస్,కేటీకే1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ భారత్ శ్రీనివాస్,నాయకులు రాకేష్ ,చరణ్, సమ్మయ్య, నరేష్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13,ప్రభాతవార్త



పుచ్చిపోయిన కూరగాయలను తీసుకొచ్చి విద్యార్థులకు వండిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ అన్నారు.శనివారం ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలురు హాస్టల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కిచెన్ రూమ్‌లో ఉన్నటువంటి కూరగాయలను పరిశీలించగా టమాటాలు దోసకాయ వంకాయలు మొత్తం పుచ్చిపోయి పురుగులు ఉన్నాయని అన్నారు.ఈ రకమైనటువంటి కూరగాయలను తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకువచ్చి కుళ్ళిన కూరగాయలను విద్యార్థులకు వండిస్తున్నారని వారు వాపోయారు.ఈ విధంగా చేయడం వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తాయని అదేవిధంగా ఫుడ్ పాయిజన్లు అవుతాయని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తుంటే వారికి మంచి భోజనం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భావించి హాస్టల్లో చేర్పిస్తే కనీసం ఏమాత్రం ఆలోచించ కుండా విద్యార్థులకు ఈ రకమైన కూరగాయలు తెచ్చి వండివడమనేది సరికాదని అన్నారు.కిచెన్ రూమ్ కూడా శుభ్రం లేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డెన్ బీరన్న పై చర్యలు తీసుకోవాలని అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎఫ్ డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులుగా మల్లిక్

చందుర్తి,డిసెంబర్ 13: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు శనివారం సర్పంచ్ ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా నర్సింగాపూర్ సర్పంచిమరాఠి మల్లిక్, ఉపాధ్యక్షులుగా నరాగుల వాణి గంగస్వామి ఎన్నికున్నారు. ప్రధాన కార్యదర్శిగా కుక్కలు నరేష్, కోశాధికారిగా కాపీల శంకర్, కార్యదర్శిగా భూక్యా మోహన్, సహాయ కార్యదర్శిగా సహనాజ్ సమీర్ కార్యవర్గ సభ్యులుగా చిలుక మల్లేశ్వరి అంజిబాబు, పోతరాజు భారతి నగేష్, మండల శారద అబ్రహం, ఆసినిపర్తి శోభారాణి సుధాకర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మల్లిక్ మాట్లాడుతూ సర్పంచ్ లు ఐక్యంగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య , సింగిల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ నాయకులు పెగ్గర్ల రామేశ్ రావు, బైరగోని రమేష్, దుమ్ము ఆనంద్,కమలాకర్ రావు, శేఖర్ రావు, ఆకుల ఎల్లయ్య,గుంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా -సర్పంచ్ వాణి

ప్రభాత వార్త చందుర్తి:



ఐకమత్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామ సర్పంచి నరాగుల వాణి గంగ స్వామి అన్నారు. శనివారం గ్రామంలో గోల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసి ముందుకు రావాలన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉండాలని కోరారు.ఐదు సంవత్సరాలు గ్రామ ప్రజల సలహాలు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బీరయ్య.కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ఉద్భవ్ పోటీల్లో మరిమడ్ల విద్యార్థుల ప్రతిభ

ప్రభాతవార్త కోనరావుపేట



ఉద్భవ్2025 పోటీల్లో కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్ తెలిపారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ (టీజీఈఎస్ ) ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 5 వరకు ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన ఉద్భవ్2025 జాతీయ స్థాయి సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి మరిమడ్ల పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ అసాధారణ ప్రతిభతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారని అన్నారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి మర్రిమడ్ల విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. గ్రూప్ డాన్స్ (జూనియర్ ట్రైబల్ ఈవెంట్) విభాగంలో జ్వితేష్ ప్రథమ బహుమతి సాదించగా సింగింగ్ లో టెబల్ విద్యానికి ప్రణీత పథమ బహుమతి సాధించగా, సింగింగ్ లో ట్రైబల్ విద్యార్థిని ప్రణీత ( ప్రథమ) బహుమతి సాధించారన్నారు. డ్రామా ఈవెంట్లో డి. హర్షిత్ ( ప్రథమ బహుమతి), వోకల్ మ్యూజిక్ (భక్తి గీతాల గ్రూప్)లో పీ. శ్రీనిధి (ద్వితీయ). ఇన్స్రుమెంటల్ మ్యూజిక్ (ఆర్కెస్ట్రా ఎన్సెంబుల్ ఫోక్ గ్రూప్)లో ఏ. నరేందర్ (ద్వితీయ), గ్రూప్ ప్లే డ్రామాలో ఉదయ్ (ద్వితీయ) బహుమతులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని వారి కష్టానికి ప్రతిఫలం తల్లిదండ్రుల పాఠశాల గౌరవాన్ని కాపాడారని అన్నారు

## గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నిబద్ధతతో పని చేస్తూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో నేడు జరగబోయేటువంటి ఎలక్షన్లలో, 17తారీకు జరగబోయేటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని,మచ్చ లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతా మనీ హామీ ఇస్తున్నటువంటి మంచి నీతి నిజాయితీపరులు గల అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు.ఎప్పుడైనా కూడా బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని,అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు గెలుపొంది ఆ తర్వాత కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని అటువంటి దృఢ సంకల్పంతో ముందుకు పోవాలన్నారు.

## దొంగల హల్ చల్

ఖానాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలో దొంగలు హల్చల్ సృష్టిస్తున్నారు.శనివారం ఖానాపురం మండల కేంద్రంలోని రామాలయంలో హుండీలో ఉన్న నగదును దొంగలించిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీరాముని ఆలయంలో ఉన్న హుండీ అపహరించి దానిలో ఉన్న నగదు రూపాయలు రెండువేలను దొంగలించి అట్టి హుండీని ఆలయంలో ఉన్నటువంటి యాగశాలకు సమీపంలో పడవేసి వెళ్లినట్లు వారు తెలిపారు.

# ఉద్యమం నుండి ప్రజా ప్రతినిధికి ఎదిగిన గట్టన్న

మంథని ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి జైలుకు వెళ్లి రాష్ట్రం సిద్ధించిన అనంతరం గ్రామ ప్రజల కోసం సమస్యల పరిష్కారానికి నిరంతర పాటు పడుతున్నగట్టయ్యా నేడు ప్రజాప్రతినిధిగా సర్పంచ్ గ్రామ ప్రజలు ఆశీర్వదించారు. మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన గుడిసె గట్టయ్య నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో పలు కేసుల్లో ఉండి అనేక సార్లు పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న గట్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం టిఆర్ఎస్ లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఈ తరుణంలోనే ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించారు. అంతకుముందు గ్రామ వార్డు సభ్యులుగా ఉప సర్పంచ్ గా పదవులు నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కన్నాల గ్రామం బీసీ జనరల్గా




రిజర్వేషన్ రావడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కన్నాల గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి దాదాపు 170 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా ఎన్ని కైనారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అనంతరం ప్రజాసేవ చేయడానికి నేడు గ్రామ ప్రజలు గట్టయ్య కు సర్పంచి పదవిని అప్పగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో కన్నాల గ్రామ ప్రజల దీవెనలతో తాను సర్పంచ్ గా ఎన్నికైనా నని రానున్న 5 సంవత్సరాల్లో కన్నాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. తనకు ఓట్లు వేసి దీవించిన వారికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్తారం మండలంలో ఉప సర్పంచ్లు వీరే

**- 18న ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచ్, ఉప సర్పంచ్లు**

**-హరిపురం ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా**

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగాయి. ఇందులో ఎక్కడా ఎన్నిక వాయిదా పడకుండా 15 స్థానాలకు సర్పంచ్లను ఎన్నుకున్నారు. అదేవిధంగా 15 గ్రామ పంచాయతీలకు గాను ఒక హరిపురం మినహా మిగతా 14 గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్లను సైతం ఎన్నుకున్నారు. ఇందులో ఖమ్మంపల్లి కారుకూరి సతీష్, ఇప్పలపల్లి కల్పన, సీతంపేట ఇందారపు నవీన్, జిల్లెలపల్లి జన్నె శ్రీవాణి ప్రవీణ్, ముత్తారం అమ్ము రజిత శ్రీనివాస్, ఓడేడు దాసరి ప్రశాంత్, పారుపల్లి బోడ శ్యామల పాపయ్య, లక్కారం చల్లూరి రాజ్కుమార్, మచ్చుపేట బి.రాకేష్, అడవి శ్రీరాంపూర్ అనవేన హరిత తిరుపతి, పోతారం తూడూరి శారద నరేందర్, మైదంబండ రామస్వామి, దరియాపూర్ సమ్మక్క, కేశనపల్లి సింగనవేన సదయ్యలు ఎన్నికయ్యారు. ఈ నెల 18న సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరనున్నారు. అయితే గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాగా కొత్త పాలకులు కొలువుదీరనుండటంతో గ్రామాలోని సమస్యలు పరిష్కారవుతాయని గ్రామాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13,ప్రభాతవార్త

పుచ్చిపోయిన కూరగాయలను తీసుకొచ్చి విద్యార్థులకు వండిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ వీరన్న పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలుర హాస్టల్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కిచెన్ రూమ్లో ఉన్నటువంటి కూరగాయలను పరిశీలించగా టమాటాలు దోసకాయ వంకాయలు మొత్తం పుచ్చిపోయి పురుగులు ఉన్నాయని అన్నారు. ఈ రకమైనటువంటి కూరగాయలను తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకువచ్చి కుళ్ళిన కూరగాయలను విద్యార్థులకు వండిస్తున్నారని వారు వాపోయారు. ఈ విధంగా చేయడం వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తాయని అదేవిధంగా ఫుడ్ పాయిజన్లు అవుతాయని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తుంటే వారికి మంచి భోజనం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భావించి హాస్టల్లో చేర్పిస్తే కనీసం ఏమాత్రం ఆలోచించ కుండా విద్యార్థులకు ఈ రకమైన కూరగాయలు తెచ్చి వండివడమనేది సరికాదని అన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నిబద్ధతతో పని చేస్తూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో నేడు జరగబోయేటువంటి ఎలక్షన్లలో, 17తారీకు జరగబోయేటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని, మద్య లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతా మనీ హామీ ఇస్తున్నటువంటి మంచి నీతి నిజాయితీపరులు గల అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఎప్పుడైనా కూడా బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు గెలుపొంది ఆ తర్వాత కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని అటువంటి దృఢ సంకల్పంతో ముందుకు పోవాలన్నారు.

## రెండవ విడుత పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

దుగ్గొండి, డిసెంబర్ 13,ప్రభాతవార్త

రెండవ విడుత పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండల కేంద్రంలో శనివారం హైస్కూల్లో పోలింగ్ సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా చేయాలన్నారు. దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి, వెంకటాపురం గ్రామాల్లో హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంచాయితీ ఎన్నికల్లో 33 గ్రామపంచాయితీలకు గాను 92అభ్యర్థులు బరిలో నిలిచారు. 282 వార్డులకు 577 అభ్యర్థులు బరిలో నిలిచారు. నారాయణ తండ గ్రామపంచాయితీ సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 33 గ్రామ పంచాయితీల్లో సిబ్బంది రిటర్నింగ్ అధికారులు 33,ప్రొసింగ్ అధికారులు 274,ఓపిఓ ఆదర్ పోలింగ్ అధికారులు 323,జోనల్ అధికారులు నలుగురు,మైక్రో అబ్జర్వర్ ఏడుగురు,641 సిబ్బంది,155మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారని,282 పోలింగ్ స్టేషన్లకు గాను 641మంది సిబ్బంది పని చేస్తున్నారని ఎంపిడిఓ లెక్కల అరుంధతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్రావు, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీతో ప్రాణభయం పాములతో వేగలేకపోతున్నాం

నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం నెల్లికుదురు మోడల్ స్కూల్ పరిసరాల్లో, గ్రామ ఇళ్ల మధ్యన గతంలో నెలకొల్పిన పల్లె ప్రకృతి వనం వలన విష సర్పాల నుండి గ్రామ ప్రజలతోపాటు, సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం రాత్రి ప్రజలు అటు ఇటు సంచరించే సమయంలోనే పల్లె ప్రకృతి వనంలో నుండి అతి పెద్దదైన కూతేడి పాము రోడ్డుపైకి రావడానికి కాలనీవాసులు అప్రమత్తమై చాకచక్యంగా విష సర్పాన్ని చంపి, ప్రజలకు కానీ, స్కూల్ విద్యార్థులకు గాని ఎలాంటి హాని కలగకుండా ప్రయత్నం చేశారు.

# మంథని వార్త



## రేపు ఓడేడులో మహా పడి పూజ మహోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో రేపు సోమవారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ తెలిపారు. తాను 18వ శబరి యాత్ర వెళ్తున్న సందర్భంగా ఈ మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహా పడి పూజ సాయికిరణ్ శర్మ గురుస్వామి నేతృత్వంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి మండ లంలోని అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన జబర్దస్త్ కళాకారుడు

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సర్పంచ్గా ఎన్నికైన నక్క రాజేశ్వరీ రాజయ్యను, 5వ వార్డు సభ్యురాలు మంథని రాజేశ్వరీ సమ్మయ్య, 8వ వార్డు సభ్యురాలు మెంత్రి దుర్గమ్మ నర్సయ్యలను జబర్దస్త్ కళాకారుడు మంథని శ్రీనివాస్ దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందనలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని రమేష్, గ్రామస్తులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ,డిసెంబర్ 13,ప్రభాతవార్త

నెక్కొండ పట్టణానికి చెందిన బొమ్మెరబోయిన కిరణ్ అనిల్ల తల్లి మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్ పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు ఐనుపూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, ఆంజనేయస్వామి, దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి, 8వ వార్డ్ సభ్యులు చల్లా విష్ణు వర్ధన్ రెడ్డి రావుల నర్సింహా రెడ్డి, కదురు సాంబయ్య, జగన్, కక్కెర్ల శ్రీనివాస్, పెద్దకాసు మల్లయ్య, చల్లా చందు రెడ్డి, నేతుల సారంగం, బండి చిన్ని, కక్కెర్ల నాగయ్య, దుర్గాల అశోక్, బాల్నే ప్రశాంత్ తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బ్యాలెట్ పత్రం నమూనాపై అధికారులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనాపై బిఆర్ఎస్ నాయకులు శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ వారు ఎంపీడీవో ఎన్నికల అధికారి వెంకట సాయి శివానంద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ బరిలో మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. వారికి కేటాయించిన గుర్తులు ఉన్న బ్యాలెట్ పేపర్ వరుసగా కాకుండా పక్కపక్కన వచ్చేలా ముద్రించారన్నారు. దీనివల్ల రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల గుర్తులు పక్కపక్కనే వచ్చాయన్నారు.

# మా ఊరికి బడి కావాలి... మా పిల్లలకు చదువు రావాలి

### ప్రాథమిక విద్య కోసం కాలినడకన విద్యార్థుల అగచాట్లు
### మంగువాయిబాడువాలో ప్రాథమిక పాఠశాల
### నిర్మించాలంటూ గ్రామస్తుల మొర



**దుమ్ముగూడెం. ప్రభాతవార్త** దుమ్ముగూడెం మండలం లోని గిరిజన గ్రామమైన మంగువాయిబాడవా గ్రామంలో చిన్నారులు ప్రాథమిక విద్య కోసం కాలినడకన రెండుకిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళుతూ పడరాని పాట్లు పడుతున్నారు మంగువాయి బాడువా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ప్రాథమికంగా విద్యను పూర్తి చేసిన చిన్నారులు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యను అభ్యసించుటకు గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేక సుమారు కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల మేర వరకు నడుచుకుంటూ వెళ్తూ అనేక అగచాట్లు పడుతున్నారు తమ పిల్లలు పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చేంతవరకు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు గ్రామంలో సుమారు 100 ఇల్లు ఉన్నాయి గ్రామంలో అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక విద్య కోసం ఆ గ్రామంలోని విద్యార్థులు సమీపంలోని శ్రీనగర్ కాలనీ అంజి పాక గ్రామాలలోఉన్న ప్రాథమిక పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుంది ఆ పాఠశాలలకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా గ్రామంలో కూడా పాఠశాల ఉంటే విద్యార్థులు క్రమంగా పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించే అవకాశాలు మెండుగా ఉంటాయని తల్లిదండ్రులు అంటున్నారు అంత దూరం నడవలేక విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా మానేస్తున్నారని తమ పిల్లలకు విద్య అందని ద్రాక్షలాగే మారిందని వాపోతున్నారు ఏజెన్సీలోని విద్యార్థుల విద్య కోసం కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు ఇలాంటి గ్రామాలపై దృష్టి పెట్టి పాఠశాల నిర్మించాలని వారు కోరుతున్నారు గ్రామంలోని కల్లూరి వారి గుంపు నుండి కొందరు విద్యార్థులు శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఉన్న పాఠశాలకు తుర్రం వారి గుంపు నుండి అంజి పాక గ్రామానికి మరికొందరు చిన్నారులు ప్రాథమిక విద్య కోసం నడిచి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజు కూలి పనులు చేస్తే గడవని మాకు పిల్లలు అంత దూరం నడిచి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేంతవరకు భయాందోళనకు గురి అవుతున్నామని వ్యక్తం చేస్తున్నారు తమ పిల్లలు కూడా అందరి పిల్లల లాగే విద్యను అభ్యసించాలని ఎంతో ఆశతో ఉన్నా పాఠశాల లేక ఆశలు అడియాసలు అవుతున్నాయని తల్లిదండ్రులు అంటున్నారు గ్రామంలో సుమారు 25 నుండి 30 మంది విద్యార్థులు సమీప గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల మొర ఆలకించి ఆ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మించాలని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

### పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు

**సారపాక, డిసెంబర్14, ప్రభాత వార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలి మడుగు శివారు నందు శనివారం ఓవాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం గుట్ట లక్షీ ్మపురం గ్రామానికి చెందిన కోరెం నాగేశ్వరరావు , మడకం లక్ష ్మన్ లు కలిసి ముసలిమాడుగు గ్రామ శివారు గండమళ్ళ రాజు మొక్క జొన్న చేను వద్ద గల వాగులో గాలలతో చేపలు పట్టుటకు ఉదయం వెళ్ళగా అక్కడ వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉండగా చుచి వారు వెంటనే ముసలిమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి మూల వెంకటనాగిరెడ్డి వద్దకు వెళ్లి ముసలిమాడుగు శివారు వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉన్నది ఈ శవం గత మూడు నుండి నాలుగు రోజుల క్రితం నీటిలో పడి చనిపోయి ఉండవచ్చును. ఈ శవము బాగా కుళ్ళి పోయి ఉంది గుర్తు పట్టుటకు వేలులేకుండా ఉన్నది అని చెప్పగా వెంటనే పంచాయతీ సెక్రెటరీ వెళ్లి చూసి ఈ గుర్తుతెలియని మగ మృతదేహం వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు ఉండి, తెలుపు, నలుపు రంగులు అడ్డం గీతలతో హాఫ్ హ్యాండ్ టీ షర్టు కు కాలర్ లేదు, గోధుమ రంగులో లోయర్ వేసుకున్నాని ఉన్నాడని తెలిపారు. మృతుడి మెడలో నలుపు పూసలు, లేత ఎరుపు మరి గోధుమ వర్ణంలో దారం కలిగిన ఉండి , శవం పూర్తిగా శరీరము ఉబ్బి ఉన్నది కుళ్ళిన స్థితిలో ఉండి చర్మం ఊడి పోతుందని ముక్కు, నోటి, చెవి నుండి ఎర్రని ద్రవం తో కూడిన నీరు బయటికి వస్తుంది అని తెలిపారు. మృతుడి ఎత్తు సుమారు 5ఖి.4ఖిఖి ఉండును అని పిర్యాదు ఇవ్వగా సబ్ ఇనస్పెక్టర్ నాగ బిక్షం కేసు నమోదు చేసి పరిశోదన చేయుచున్నారు.

# దుర్గమ్మ గుడికి పయనమైన భవాని దీక్షదారులు



**దుమ్ముగూడెం. ప్రభాతవార్త** దుమ్మగూడెం మండల పరిధిలోని సున్నంబట్టి బైరాగులపాడు గ్రామానికి చెందిన భవాని మాల దీక్షపరులు శనివారం విజయవాడ దుర్గమ్మ గుడికి పయనమయ్యారు 21 రోజులపాటు భవాని మాల ధరించి భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో పూజలు నిర్వహించిన భవాని మాలదారులు ఇరుముళ్ళు కట్టుకొని దీక్ష విరమించేందుకు విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా సున్నంబట్టి బైరాగులపాడు గ్రామాల ప్రజలు వారికి శుభం కలగాలని దుర్గమ్మ దర్శనం మంచిగా జరగాలని వీడ్కోలు పలికారు

# గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోండి

### మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి



**బూర్గంపహాడ్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13 పంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని పుష్కర వాహనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి 22 నెలల్లో చేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళామని అన్నారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది పంచాయతీలలో ఐదు పంచాయతీలను ఏకగ్రీవము చేసుకున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏకగ్రీవం కాలేదని గుర్తు చేశారు. మిగిలిన 13 పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు పంచాయతీలు మినహా మిగిలిన అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలిచారని మిగిలిన రెండు పంచాయతీలైన మోతే కోయగూడెం మన మిత్రపక్షమైన టిడిపి బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలుపేమని పేర్కొన్నారు. కాగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు మనకు మనమే పోటీపడి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం లో వర్గాలుగా విడిపోయి పోటీ చేయడంతో అది టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడం మన అనైక్యతకు నిదర్శనం అని చేచేతుల అక్కడ మన పార్టీ ని మనమే నాశనం చేసామని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి వర్గాలకు అవకాశం లేకుండా అందరం ఐక్యతగా పనిచేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని ఆయన ద్వారా కూడా మన గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను తెప్పించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్,టిడిపి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ, నూతన సర్పంచులు కిషోర్ నాయక్, బాదం వెంకటేశ్వర రెడ్డి,మంద నాగరాజు, తాటివాని, కుంజా కొండమ్మ, బానోత్ నరసింహా, వర్స మంగమ్మ, బొర్ర సుభద్ర, బొల్లి నిరోషా, సురేందర్,పద్మ,శర్ప నాగమణి,తాటి లక్ష్మి ్మ, పలు పార్టీల చెందిన నాయకులు పలు గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన వార్డుసభ్యులు పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మూటలు వస్తేనే......తాత మధు వస్తాడు.

### మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్షీ ్మనారాయణ



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి, సర్పంచ్ అభ్యర్థితో పాటు 14 మంది వార్డు సభ్యులను గెలిపించిన పట్టణ ఓటర్ల కు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్షీ ్మనారాయణ కృతజ్ఞత తెలిపారు. శనివారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పై అనేక ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు పై ఘాటుగా స్పందించారు. ఉప ఎన్నికలు, ఎన్నికలు వచ్చిన సందర్భంలోనే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు స్థానికంగా ప్రత్యక్షమై రాజకీయం చేస్తాడు. ఎందుకంటే ఎన్నికల సమయంలో మూటలు వస్తాయి .కాబట్టి వాటిని సరి చేసే క్రమంలో వస్తాడు తప్ప పార్టీ కోసం అభ్యర్థి కోసం ఎక్కడ కష్టపడ్డ దాఖలు లేవని మాజీ ఎమ్మెల్సీ బాలశని లక్షీ ్మనారాయణ ఘాటుగా స్పందించారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఒకే తాటిపై నడవాలి
### మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య

క్యాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను , నాయకులను గుర్తించి వారిని ప్రోత్సహించాలి. పార్టీ మారిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి ఉన్నత స్థానం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

### భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది
### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓట్లిసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని ప్రతి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, దక్షి ణ అయోధ్యగా పిలవబడి శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైన భద్రాచలం పట్టణ అభివృద్ధి బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.

### సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలు తప్పవు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మభ్భద్రాచలం పట్టణంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నైతికంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మానే రామకృష్ణ గెలిచినట్లుగా మేము భావిస్తున్నాం అని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సర్పంచ్ గ్రామపంచాయతీ ఈవో ,కుమ్మక్కైతే ప్రజా పోరాటాలు తప్పవని నచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏజే రమేష్, ఎంబి నర్సారెడ్డి, గడ్డం స్వామి, సునీల్ ,రాధ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ఎంట్రన్స్

**సత్తుపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా జరిగింది. పై రెండు సెంటర్లలోనూ కలిపి 474 విద్యార్థులను కేటాయించగా 418 మంది విద్యార్థులు హాజరయ్యారు .బాలురు ప్రభుత్వ పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా పాఠశాలప్రధానోపాధ్యాయుడు షేక్ సొందు , బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా టి ప్రసాద్ వ్యవహరించారు. పై రెండు పాఠశాల లనుమండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమం

**బూర్గంపహాడ్, డిసెంబర్14, ప్రభాత వార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర లో శనివారం అన్నదాత మహోత్సవ వారోత్సవాలు ఎస్బిఐ బూర్గం పహాడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని పలువురు రైతులను సన్మానించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ కే ప్రద్యుమ్న మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక రైతే అని దేశాన్ని పోషించే చేతులకు అభివందనాలు తెలియజేస్తూ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు, రైతులను ఉత్పత్తి దారుల నుండి ప్రాసెసర్లుగా మార్చడం రైతుల ఆకాంక్షను నెరవేర్చడానికిఎస్బిఐ బూర్గంపహాడ్ బ్రాంచ్ కి సంబంధించిన పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. అలాగే రైతులు ఎప్పుడు వేసే పంటలు కాకుండా అధిక లాభాలు వచ్చే చేపల పెంపకం, పామాయిల్ సాగు వంటి పంటలపై అడగులు వేయాలని వాటికి మా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. అనంతరం గ్రామ రైతు గాదె నర్సిరెడ్డి రైతు లను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను ప్రస్తుతం చేపల పెంపకం మొదలు పెట్టానని అలాగే మీరు కూడా బ్యాంకు వారిని సంప్రదించి అటువైపుగా అడుగులు వేయాలని బూర్గంపహాడ్ శాఖ అన్ని విధాలుగా మనకు సహాయ సహకారాలు అందిస్తారు అని తెలియజేశారు.

# రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**-మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన..**

మానకొండూర్, ప్రభాతవార్త:





రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# ఓటరు చేతిలో సరైనోడు !

- ◆నేడే రెండవ విడత పంచాయతీ ఎన్నికలు
- ◆ఓటు వజ్రాయుధం గురి తప్పితే అధోగతే!
- ◆ఒక్క ఓటు మిస్ అయినా విజయం తలకిందులే !

మల్యాల, ప్రభాతవార్త:

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు,,,, స్వేచ్ఛాయుత వాతావరణం లో ఎటువంటి పార్టీ సింబల్, పార్టీల ప్రమేయం లేకుండా జరిగే ఏకైక ప్రథమ పంచాయతీ ఎన్నికలే,,,, హంగులు, ఆర్భాటాలు పార్టీల ప్రలోభాలు, జెండాలు ఏ జెండాలు లేకుండా ఊరి మధ్యలో ఉండే వ్యక్తిని తామే స్వేచ్ఛగా రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా గెలిపించి అధికారాన్ని కట్టబెట్టే ఏకైక ఎన్నిక పంచాయతీ ఎన్నికలు మాత్రమే! ఇక్కడ ఎటువంటి రాజకీయాలకు, పార్టీలకు సంబంధం లేనేలేదు, ప్రజలు నిర్భయంగా గ్రామానికి చెందిన తమకు నచ్చిన వ్యక్తికే ఎన్నుకోవడమే , గ్రామాల్లో కలియతిరిగే అవగాహన కలిగిన ప్రాధాన్యత గల వ్యక్తికే సరైనోడు అని ఊరంతా చర్చించుకుని రంగంలో దింపి ఓటు వేయడం ఒకనాటి పెద్దల ఆలోచన, నేటి ఆధునిక కాలంలో రాజకీయ పరిజ్ఞానం, విద్యావంతులు, మేధావులు సంఖ్య పెరిగి పోటీలో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు, దీనికి తోడు కొందరు రాజకీయ, ఆర్థిక బలం ఉన్న వర్గం కూడా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆసక్తిగా పోటీలో ఉంటున్నారు, మారుతున్న తరంకు అనుగుణంగా ప్రజలు, గ్రామ కట్టుబాట్లు, అభివృద్ధి, ప్రధాన సమస్యల పరిష్కారంకు పునాదు లాంటి సర్పంచ్ ఎన్నికలలో ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వినియోగిస్తేనే ఓటర్ కు నిజమైన ఓటు హక్కు స్వతంత్రం కలుగుతుంది, అయితే ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి, అభ్యర్థి విజయానికి ఒక్క ఓటు వేయి ఏనుగుల బలంతో సమానంగాకాగా, ఆ ఒక్క ఓటుతోనే ఫలితాలు తలకిందులు అయ్యే అవకాశాలు ఉన్నాయి,కోరుకున్న అభ్యర్థి స్వల్ప





ఓట్లతోనే పరాజయం పాలై ప్రమాదం ఉంది,ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం అందించిన గొప్ప వరం, ఈ ఓటు ఆయుధం ద్వారా తాము కావాలనుకున్న వ్యక్తి ని ఓటు ఆయుధం తో సర్పంచ్ కుర్చీ సాధించవచ్చు, మిస్ అయితే ప్రజా క్షేత్రంలో ఒక్క ఓటుతో ఓడిపోవడం జీవితంలో మర్చిపోలేని సంఘటనలా మారుతుంది, ఒక ఓటుతోనే కలిగే జయాపజయాలు ఇటు అభ్యర్థి అటు ఓటర్లు కూడా తమ అనుకున్న విజయాన్ని కోల్పోయి నష్టపోవాల్సి వస్తుంది, పార్టీ జెండా సింబల్ లేకుండానే స్వేచ్ఛాయుత ఓటు హక్కు కేవలం పంచాయతీ ఎన్నికలకే దక్కగా, గ్రామ స్వరాజ్యం వెల్లి విరియాలంటే తమకు నచ్చిన వ్యక్తిని తామే నిర్ణయించుకొని ఎన్నుకునే గొప్ప అవకాశం కేవలం పంచాయతీ ఎన్నికలకే దక్కుతుంది, ఈ ఎన్నికల్లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్న ప్రజల నిర్ణయంగా గ్రామ ను దృష్టిలో పెట్టుకొని తమ ఓటును మధ్యాహ్నం 1గంటలోపే పోలింగ్ కేంద్రానికి వెళ్లి వినియోగించుకుంటే గ్రామ సీమలు సింహ స్వప్నాలుగా మార నున్నాయి, ఒటే కదా అని మిస్ అయితే ఏమవుతుంది అనుకుంటే ఐదేళ్ల మీ హక్కులు కోల్పోయి నోటికి తాళం వేసుకోవాల్సిందే మరి,!

# వేములవాడ అయ్యప్ప ఆలయంలో ఘనంగా ఆరట్టు ఉత్సవం

**-అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



ఆరట్టు మహోత్సవం సందర్భంగా వేములవాడ తిప్పాపురంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, హోమము,వేదమంత్రాలతో నిర్వహించారు. దేవాలయంలో గజ గౌరీ వ్రతం మరియు ఆలయ ప్రాంగణంలో చక్రస్నానం, అభిషేకములు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో ఆలయం మారుమోగింది మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భిక్ష మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,చల్మెడ లక్ష్మీనర్సింహరావు , ప్రతాప రామకృష్ణ తోపాటు నాయకులు మాజీ కౌన్సిలర్లు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు

# రోగులకు మెరుగైన సేవలందించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోఉన్న పల్లె దవాఖానను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వైద్యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్,ఓపీ రిజిస్టర్,మందులు ఇచ్చే గది,వ్యాక్సిన్ల,మందుల స్టోర్ రూంలో పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలోశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు.డాక్టర్,సిబ్బంది అందుబాటులోఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

**-శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం**

**-రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ హెచ్చరించారు. కమిషనరేట్‌లోని పెద్దపల్లి జోన్ పరిధిలో 2వ విడత కింద పాలకుర్తి, అంతర్గాం, జూలపల్లి, ధర్మారం 04 మండలాలలో 73... గ్రామపంచాయతీలు, 97 పోలింగ్ కేంద్రాలలో, 684 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి, కన్నేపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి 07 మండలాలలో 114 గ్రామపంచాయతీలు, 112 పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని, మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1680, మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 519 ఉన్నాయని వివరించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామగుండం కమిషనరేట్ పరిధిలో 2వ విడతలో జరుగనున్న పోలింగ్‌కు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ అంబర్ కిషోర్ తెలిపారు. ఇందులో డీసీపీలు 2, ఏసీపీలు 7, సీఐలు 30 ఎస్ఐలు 95 ఉన్నారు. అదేవిధంగా ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్ 240, ఆర్మ్‌డ్ సిబ్బంది 190, క్యూఆర్‌టీ టీమ్స్ 32, రూట్ మొబైల్ పార్టీలు 62, మిగతా సిబ్బంది 200 మంది పని చేయనున్నారని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశామని, చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగిం చుకోవాలని సిపి తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీ షనరేట్‌లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సిపి అన్నారు.